ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888



## పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888



Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -180 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం 8 అక్టోబర్ 2025


## ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!



- ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను ప్రోత్సహించేది లేదని కేంద్రం స్పష్టీకరణ
- ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ
- రక్షణ లేనందునే క్రిప్టోలపై అధిక పన్నులు : పీయూష్ గోయల్
- ఖతార్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై చర్చలు వేగవంతం

**న్యూఢిల్లీఅక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**
దేశంలో క్రిప్టోకరెన్సీ భవిష్యత్తుపై కేంద్ర ప్రభుత్వం మరోసారి తన వైఖరిని స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) లేదా దేశీయ కరెన్సీ వంటి ఎలాంటి ఆధారం లేని ప్రైవేట్ క్రిప్టోకరెన్సీలను తాము ప్రోత్సహించబోమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తేల్చిచెప్పారు. దీనికి ప్రత్యామ్నాయంగా ఆర్‌బీఐ గ్యారెంటీతో కూడిన మిగతా 2లో...

## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే సత్తా భారత్‌కు ఉంది

- ఆన్‌లైన్‌లో నా డీప్ ఫేక్ వీడియోలు కూడా చూశాను: నిర్మలా సీతారామన్
- పెట్టుబడిదారుల కోసం సెబీ, ఎన్‌పీసీఐ ప్రత్యేక యూపీఐ హ్యాండిల్స్
- యూపీఐ ఐడీ, ఖాతా వివరాలు సరిచూసేందుకు 'సెబీ చెక్' ఫీచర్

2లో.




# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

## తెలంగాణ టీడీపీ నేతలతో చంద్రబాబు కీలక సమావేశం...

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చాలా కాలం తర్వాత తెలంగాణ పార్టీ వ్యవహారాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణలో పార్టీకి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా ఆయన కీలక నేతలతో సమావేశమయ్యారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టి పెట్టి, క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలంటూ తెలంగాణ టీడీపీ నేతలకు దిశానిర్దేశం చేశారు.

- ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో సమావేశం
- కమిటీల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్
- తెలంగాణలో పార్టీ పునర్నిర్మాణంపై ప్రధాన చర్చ
- రాష్ట్రవ్యాప్తంగా 1.78 లక్షల సభ్యత్వ నమోదు
- కమిటీల నియామకం వేగవంతం చేయాలని ఆదేశం

2లో.



# స్వగ్రామంలో ముఖ్యమంత్రి

- కుటుంబ సభ్యులతో కలిసి సోదరుడి సంవత్సరీకానికి హాజరైన చంద్రబాబు
- సంవత్సరీక పూజా కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, భువనేశ్వరి, ఇందిర, నారా లోకేశ్, గిరీష్, రోహిత్



**చంద్రగిరి,అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**
సోదరుడి సంవత్సరీకానికి హాజరైన సీఎం చంద్రబాబు మూడు గంటలపాటు స్వగ్రామమైన చంద్రగిరి మండలం నారావారిపల్లెలో గడిపారు. కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీనికోసం ఆయన ఉండవల్లిలోని నివాసం నుంచి హెలిప్యాడ్‌లో బయలుదేరి మంగళవారం ఉదయం 11.20 గంటలకు ఎ.రంగంపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అక్కడ్నుంచి రోడ్డు మార్గాన 11.30 గంటలకు నారావారిపల్లెలోని ఇంటికి వచ్చారు. ఇంట్లో నారా రామ్మూర్తి నాయుడికి విస్తర (11వనెల బట్టలు పెట్టడం) కార్యక్రమంలో పాల్గొన్నారు. మధ్యాహ్నం 12.25 గంటలకు సీఎం చంద్రబాబు, సతీమణి భువనేశ్వరి, కుమారుడు, మంత్రి నారా లోకేశ్, రామ్మూర్తి నాయుడి సతీమణి ఇందిర, కుమారులు నారా గిరీష్, నారా రోహిత్, సీఎం సోదరి హైమావతి, ఇతర కుటుంబ సభ్యులు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,మిగతా 2లో...

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ




- పవన్ కల్యాణ్ చొరవతతో ప్రభుత్వ నిర్ణయం
- కమిటీ ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ
- కమిటీలో కీలక శాఖల కమిషనర్లు, జిల్లా కలెక్టర్
- మత్స్యకార ప్రతినిధులకు కూడా కమిటీలో చోటు
- సీఎం, మంత్రికి ధన్యవాదాలు తెలిపిన పవన్ కల్యాణ్

కాకినాడ **అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**
కాకినాడ జిల్లా ఉప్పాడ తీర ప్రాంత మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కార దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచన మేరకు, ఈ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించేందుకు ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.మిగతా 2లో...

## మన వాదనలు బలంగా వినిపిద్దాం

- బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో నేడు విచారణ
- మంత్రులతో సీఎం రేవంత్‌రెడ్డి ముందస్తు సమాలోచనలు
- న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేకు పిలుపు



**హైదరాబాద్అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**
'బీసీ రిజర్వేషన్లకు సంబంధించి కామారెడ్డి డిక్లరేషన్ మొదలుకుని అసెంబ్లీలో తీర్మానం వరకూ పార్టీ తరపున, ప్రభుత్వం తరపున చేసిన అన్ని ప్రయత్నాలనూ హైకోర్టుకు నివేదిద్దాం%ొ%' అని ముఖ్యమంత్రి రేవంత్%ొ% మంత్రివర్గ సహచరులకు, కాంగ్రెస్ నేతలకు దిశా నిర్దేశం చేశారు.మిగతా 2లో...


## లిక్కర్ స్కామ్ కేసు.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు




- మద్యం కేసులో ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరణ
- ఈ కేసులో 39వ నిందితుడిగా ఉన్న మోహిత్‌రెడ్డి
- మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడే మోహిత్‌రెడ్డి

2లో.

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్... క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు




2లో.

- %2025 సంవత్సరానికి భౌతికశాస్త్రంలో నోబెల్ బహుమతి ప్రకటన
- ముగ్గురు అమెరికా శాస్త్రవేత్తలను వరించిన ప్రతిష్ఠాత్మక పురస్కారం
- జాన్ క్లార్క్, మైఖేల్ డివోరెట్, జాన్ మార్టినిస్‌లకు సంయుక్తంగా అవార్డు
- కంటికి కనిపించే సర్క్యూట్‌లో క్వాంటం ప్రభావాల గుర్తింపు

# కాంగ్రెస్‌లో 'దుమారం'!


## సహచర మంత్రి లక్ష్మణ్‌పై పొన్నం 'నోటి దురుసు'..అనుచిత వ్యాఖ్యలు



- బహిరంగ క్షమాపణకు దళిత సంఘాలు డిమాండ్
- 'అడ్లూరి'ని నేనేం అనలేదు.. ఇదంతా బీఆర్ఎస్ కుట్రేనన్న ప్రభాకర్
- ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారు.. అధిష్టానానికి ఫిర్యాదు చేస్తా: అడ్లూరి
- పార్టీలో ప్రకంపనలు.. సర్దుబాటుకు అధిష్టానం యత్నం

కరీంనగర్ **అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**
సహచర మంత్రిపై నోరు జారిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ ప్రభుత్వానికి కొత్త తలనొప్పి తెచ్చి పెట్టారు. సమావేశానికి సమయానికి రాలేదన్న అసహనంతో దళిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఉద్దేశించి 'ఆ దున్నపోతుగానికేం తెలుసు' అంటూ బాడీ షేమింగ్‌పై చేసిన వ్యాఖ్యల వీడియో మిగతా 2లో...






## వైసీపీ డిజిటల్ బుక్... సొంత నేతలకే సెగ...

### మాజీ ఎమ్మెల్యేపై ఫిర్యాదు

- టీడీపీకి కౌంటర్‌గా వైసీపీ తెచ్చిన డిజిటల్ బుక్
- మొదటికే మోసం... సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు
- మడకశిర మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై రెండు ఆరోపణలు
- చైర్మన్ పదవికి రూ. 25 లక్షలు తీసుకున్నారని ఓ కౌన్సిలర్

2లో.

## ఆర్‌బీఐ గ్యారెంటీతో త్వరలో డిజిటల్ కరెన్సీ!

(మొదటి పేజీ తరువాయి)

అధికారిక డిజిటల్ కరెన్సీని త్వరలోనే తీసుకురానున్నట్లు ప్రకటించారు. దోహాలో పర్యటిస్తున్న సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ "ఎలాంటి సార్వభౌమ లేదా ఆస్తిపరమైన మద్దతు లేని క్రిప్టోకరెన్సీలను మేం ప్రోత్సహించడం లేదు. ప్రజలు నష్టపోకూడదనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నాం. అందుకే వాటిపై నిషేధం విధించకపోయినా, వాటి వినియోగాన్ని నిరుత్సాహపరిచేందుకు భారీగా పన్నులు వేస్తున్నాం" అని వివరించారు. భారత ప్రభుత్వం తీసుకురాబోయే డిజిటల్ కరెన్సీ ప్రయోజనాల గురించి ఆయన వివరిస్తూ "ఆర్‌బీఐ హామీతో రానున్న ఈ డిజిటల్ కరెన్సీ ద్వారా లావాదేవీలు మరింత సులభతరం అవుతాయి. కాగితం వాడకం గణనీయంగా తగ్గుతుంది. ప్రస్తుత బ్యాంకింగ్ వ్యవస్థ కన్నా వేగంగా, పారదర్శకంగా లావాదేవీలు జరపవచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా, ప్రతి లావాదేవీని గుర్తించే సౌలభ్యం ఉంటుంది" అని తెలిపారు. ఇదే పర్యటనలో భాగంగా భారత్, ఖతార్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం, పెట్టుబడులను విస్తరించే లక్ష్యంతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ)పై చర్చలు జరిపినట్లు గోయల్ వెల్లడించారు. ఖతార్ వాణిజ్య మంత్రితో జరిపిన సమావేశంలో ఈ చర్చలను వేగవంతం చేయాలని ఇరు దేశాలు అంగీకరించినట్లు తెలిపారు. "వచ్చే ఏడాది మధ్య నాటికి లేదా మూడో త్రైమాసికం లోపు ఈ ఒప్పందాన్ని ఖరారు చేయగలమని భావిస్తున్నాం" అని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఇరు దేశాల మధ్య వాణిజ్యం 14.15 బిలియన్ డాలర్లకు చేరింది. ఈ ఒప్పందం ద్వారా ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఇప్పటికే యూఏఈతో వాణిజ్య ఒప్పందం కుదుర్చుకున్న భారత్, త్వరలో ఒమన్‌తో కూడా ఇలాంటి ఒప్పందంపై సంతకం చేయనుంది.

## చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి హైకోర్టులో చుక్కెదురు

**అమరావతి అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**

వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి కుమారుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో ఆయన దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన కేసులో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి 39వ నిందితుడిగా ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో తనపై నమోదైన కేసులో ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, ఆయన అభ్యర్థనను పరిగణనలోకి తీసుకోలేదు. వాదనలు విన్న అనంతరం మోహిత్‌రెడ్డి దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. హైకోర్టు నిర్ణయంతో మోహిత్‌రెడ్డికి ఈ కేసులో నిరాశే ఎదురైంది.

## స్వగ్రామంలో ముఖ్యమంత్రి

(మొదటి పేజీ తరువాయి)

శాప్ చైర్మన్ రవినాయుడు రామ్మూర్తి నాయుడి ఘాట్‌కు చేరుకుని నివాళులర్పించారు. అక్కడ్నుంచి 12.55 గంటలకు ఇంటికి బయలుదేరారు. సీఎం ఇంటి ముందున్న వందలాది మంది ప్రజలు, కార్యకర్తల నుంచి అర్జీలను స్వీకరించారు. దాదాపు అరగంట పాటు ప్రజలతో ఉన్నారు. అనంతరం ఇంటిలోపలకు వెళ్లిన ఆయన మధ్యాహ్నం 2.10 గంటలకు హెలిప్యాడ్‌కు బయలుదేరారు. ఆ సమయంలోనూ ఇంటి ముందున్న బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. అనంతరం ఎ.రంగంపేట నుంచి హెలికాప్టర్‌లో సీఎం, మంత్రి లోకేశ్ ఉండవల్లికి తిరుగు ప్రయాణమయ్యారు. మధ్యాహ్నం 3.30 గంటలకు సీఎం సతీమణి నారా భువనేశ్వరి రోడ్డు మార్గంలో రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని హైదరాబాదు వెళ్లారు.

## మన వాదనలు బలంగా వినిపిద్దాం

(మొదటి పేజీ తరువాయి)

ఇందులో భాగంగా ట్రిబుల్ టెస్ట్ (సామాజిక ఆర్థిక కులగణన సర్వే, డెడికేషన్ కమిషన్ ఏర్పాటు,జీవో విడుదల) కూడా పాసయ్యామంటూ న్యాయస్థానానికి విడమరిచి చెప్పాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టులో బీసీ రిజర్వేషన్ల పిటిషన్ కొట్టేసిన సంగతి విదితమే. కాగా బుధవారం ఈ అంశం హైకోర్టులో విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. మంగళవారం సాయంత్రం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో సీఎం రేవంత్ మంత్రులు, కాంగ్రెస్ నేతలతో సమావేశమయ్యారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఈ భేటీలో పాల్గొన్నారు. రిజర్వేషన్లపై హైకోర్టులో తీర్పు ఏ విధంగా రావచ్చు? అది అనుకూలంగా వస్తే ఏం చేయాలి? ప్రతికూలమైతే ఎలా స్పందించాలి? అనే అంశాలపై సీఎం ఈ సందర్భంగా వారితో సుదీర్ఘంగా సమాలోచనలు చేశారు. రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను అమలు చేసేందుకు తమ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందనే విషయాన్ని కోర్టుకు నివేదించాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు బలమైన వాదనలు వినిపించేందుకు వీలుగా సుప్రీంకోర్టులో కేసును వాదించిన న్యాయవాదులు అభిషేక్ సింఘ్వీ, సిద్దార్థ దవేలను రప్పించాలని కోరారు. రాష్ట్రంలో చేపట్టిన సామాజిక, ఆర్థిక కుల గణన, దాంతోపాటు డెడికేషన్ కమిషన్ ఏర్పాటు, అనంతరం అసెంబ్లీలో తీర్మానించిన విషయాలను న్యాయస్థానం దృష్టికి తీసుకుపోవాలని సూచించారు. ఆ మేరకే జీవో ఇచ్చిన విషయాన్నీ ప్రస్తావించారు. ఇదే సమయంలో ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల అమలు విధానాన్ని ఏకరువు పెట్టాలన్నారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి కులగణనను చేపట్టామనీ, తదనుగుణంగా రిజర్వేషన్లకు ఆమోదముద్ర వేయాలంటూ కేంద్రాన్ని, రాష్ట్రపతిని కోరామని తెలిపారు. అయితే రాజకీయంగా తమను ఇరుకున పెట్టేందుకే అటు రాష్ట్రపతిగానీ, ఇటు ప్రధానిగానీ అపాయింట్‌మెంట్ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడ గవర్నర్ కూడా ఇదే రకంగా వ్యవహరించటం శోచనీయమన్నారు. మరోవైపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించకపోవటం మూలాన కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, గ్రాంట్లు, ఇతర సాయాలు నిలిచిపోయాయని సీఎం రేవంత్ గుర్తు చేశారు.

## భౌతికశాస్త్రంలో ముగ్గురికి నోబెల్...
## క్వాంటం ప్రపంచాన్ని కళ్లకు కట్టిన శాస్త్రవేత్తలు

**న్యూఢిల్లీఅక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**భౌతికశాస్త్ర విభాగంలో నోబెల్ బహుమతి-2025ని ప్రకటించారు. ఈ అత్యంత ప్రతిష్ఠాత్మక అవార్డును ముగ్గురు అమెరికన్ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గెలుచుకున్నారు. జాన్ క్లార్క్, మైఖేల్ హెచ్. డివోరెట్, జాన్ ఎం. మార్టినిస్‌లను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ మంగళవారం ప్రకటించింది. అణువుల స్థాయిలో మాత్రమే సాధ్యమనుకున్న క్వాంటం భౌతికశాస్త్ర సూత్రాలను, కంటికి కనిపించేంత పెద్ద ఎలక్ట్రిక్ సర్క్యూట్‌లో విజయవంతంగా ప్రదర్శించినందుకు గాను వారికి ఈ గౌరవం దక్కింది. క్వాంటం మెకానిక్స్ ప్రకారం, ఒక కణం తనకు అడ్డుగా ఉన్న గోడను సైతం దాటుకుని వెళ్ళగలదు. దీనినే 'టన్నెలింగ్' అంటారు. అయితే ఇలాంటి వింత ప్రవర్తనలు కేవలం సూక్ష్మ ప్రపంచానికే పరిమితమని ఇప్పటివరకు భావించేవారు. కానీ, ఈ ముగ్గురు శాస్త్రవేత్తలు 1984-85 మధ్యలో చేసిన ప్రయోగాలతో ఈ అభిప్రాయాన్ని మార్చేశారు. వారు సూపర్ కండక్టర్లతో, మధ్యలో ఒక విద్యుత్ నిరోధక పొర (జోసెఫ్‌సన్ జంక్షన్) ఉండేలా ఒక ప్రత్యేకమైన ఎలక్ట్రిక్ సర్క్యూట్‌ను రూపొందించారు. ఈ సర్క్యూట్‌లో విద్యుత్‌ను ప్రవహింపజేసినప్పుడు, అందులోని కణాలన్నీ కలిసి ఒకే 'స్థూల కణం'గా ప్రవర్తించడాన్ని వారు గమనించారు. ఈ స్థూల కణం, ఎలాంటి అడ్డంకి లేకపోయినా క్వాంటం టన్నెలింగ్ ద్వారా సున్నా వోల్టేజ్ స్థితి నుంచి బయటపడటాన్ని వారు నిరూపించారు. అలాగే, ఈ వ్యవస్థ నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే శక్తిని గ్రహించడం లేదా విడుదల చేయడాన్ని (ఎనర్జీ క్వాంటైజేషన్) కూడా ప్రయోగాత్మకంగా చూపించారు. ఈ ఆవిష్కరణపై నోబెల్ కమిటీ ఛైర్ ఓల్ ఎరిక్సన్ స్పందిస్తూ, "శతాబ్దాల నాటి క్వాంటం మెకానిక్స్ నిరంతరం కొత్త ఆశ్చర్యాలను అందిస్తుండటం అద్భుతంగా ఉంది. అన్ని డిజిటల్ టెక్నాలజీలకు క్వాంటం మెకానిక్సే పునాది కాబట్టి ఇది ఎంతో ఉపయోగకరం" అని తెలిపారు. ఈ పరిశోధనలు క్వాంటం కంప్యూటర్లు, క్వాంటం సెన్సార్లు, క్వాంటం క్రిప్టోగ్రఫీ వంటి భవిష్యత్ టెక్నాలజీల అభివృద్ధికి మార్గం సుగమం చేస్తాయని శాస్త్ర ప్రపంచం భావిస్తోంది.

## మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ


(మొదటి పేజీ తరువాయి)

ఈ కమిటీలో పలువురు కీలక అధికారులు సభ్యులుగా వ్యవహరించనున్నారు. పరిశ్రమల శాఖ, మత్స్యశాఖ కమిషనర్లతో పాటు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ, కాకినాడ జిల్లా కలెక్టర్ ఇందులో ఉంటారు. స్థానిక సమస్యలపై పూర్తి అవగాహన కోసం, మత్స్యకార వర్గం నుంచి జిల్లా కలెక్టర్ నామినేట్ చేసే ప్రతినిధులకు కూడా ఈ కమిటీలో స్థానం కల్పించారు. ఉప్పాడ మత్స్యకారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు త్వరితగతిన శాశ్వత పరిష్కారం చూపాలన్న లక్ష్యంతో ఈ కమిటీ పనిచేయనుంది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. మత్స్యకారుల సమస్యలపై తాను చేసిన సూచనకు తక్షణమే స్పందించి కమిటీ ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు, మత్స్యశాఖ మంత్రి అచ్చెన్నాయుడులకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ నిర్ణయంతో ఉప్పాడ మత్స్యకారుల సమస్యలకు త్వరలోనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# వైసీపీ డిజిటల్ బుక్... సొంత నేతలకే సెగ...

**అమరావతి అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**

అధికార కూటమి నేతలను లక్ష్యంగా చేసుకుని వైసీపీ ప్రారంభించిన 'డిజిటల్ బుక్' కార్యక్రమం అనూహ్యంగా ఆ పార్టీకే ఇబ్బందికరంగా మారింది. ప్రత్యర్థులపై ఫిర్యాదులు నమోదు చేయాలన్న ఉద్దేశంతో తెచ్చిన ఈ వేదికపై సొంత పార్టీ నేతలపైనే ఫిర్యాదులు అందుతున్నాయి. తాజాగా మాజీ ఎమ్మెల్యేపైనే తీవ్ర ఆరోపణలతో కూడిన ఫిర్యాదులు రావడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళితే, మడకశిర వైసీపీ మాజీ ఎమ్మెల్యే తిప్పేస్వామిపై ఇద్దరు బాధితులు డిజిటల్ బుక్‌లో ఫిర్యాదు చేశారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి ఇప్పిస్తానని చెప్పి తన వద్ద నుంచి రూ. 25 లక్షలు తీసుకున్నారని కౌన్సిలర్ ప్రియాంక, ఆమె తండ్రి విక్రమ్ ఆరోపించారు. ఈ




మేరకు వారు డిజిటల్ బుక్‌లో తమ ఫిర్యాదును నమోదు చేశారు. ఇదే తరహాలో, అంగన్‌వాడీ హెల్పర్ ఉద్యోగం కోసం తన దగ్గర రూ. 75 వేలు తీసుకున్నారని దోక్కలపల్లి గ్రామానికి చెందిన రామరాజు అనే వ్యక్తి కూడా తిప్పేస్వామిపై ఫిర్యాదు చేయడం గమనార్హం. టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన 'రెడ్ బుక్'కు దీటుగా, తమ పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసే వారి వివరాలు నమోదు చేసేందుకు వైసీపీ అధినేత జగన్ ఈ డిజిటల్ బుక్‌ను ప్రారంభించారు. తాము తిరిగి అధికారంలోకి వచ్చాక ఈ బుక్‌లోని ఫిర్యాదులపై విచారణ జరిపి, దోషులను చట్టం ముందు నిలబెడతామని ఆయన హామీ ఇచ్చారు. అయితే, ఇప్పుడు సొంత పార్టీ నేతపైనే అక్రమ వసూళ్ల ఆరోపణలు రావడంతో ఈ వ్యవహారం మొదటికే మోసం తెచ్చినట్లయింది.

ప్రతిపక్షాలను ఇరుకున పెట్టాలనుకున్న అస్త్రం, ఇప్పుడు తమ మెడకే చుట్టుకోవడంతో వైసీపీ అధిష్ఠానం డైలమాలో పడింది. ఈ ఫిర్యాదులపై పార్టీ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

## ఏఐ రంగంలో గ్లోబల్ హబ్‌గా మారే
# సత్తా భారత్‌కు ఉంది

**న్యూఢిల్లీఅక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ టెక్నాలజీ ప్రమాదంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్‌లో తన ముఖంతోనే సృష్టించిన పలు డీప్‌ఫేక్ వీడియోలు ప్రచారంలో ఉన్నాయని, ప్రజలను తప్పుదోవ పట్టించి, వాస్తవాలను వక్రీకరించేందుకే వీటిని రూపొందిస్తున్నారని ఆమె అన్నారు. ముంబైలో మంగళవారం జరిగిన 'గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025' కార్యక్రమంలో ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. టెక్నాలజీ పెరిగేకొద్దీ ఆర్థిక మోసాల స్వరూపం కూడా పూర్తిగా మారిపోయిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఇదివరకటిలా ఫైర్‌వాల్స్‌ను బద్దలు కొట్టడం కాదని, ఇప్పుడు నేరుగా ప్రజల నమ్మకాన్నే హ్యాక్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. "కృత్రిమ మేధ (ఏఐ)ను ఉపయోగించి నేరగాళ్లు గొంతులను అనుకరిస్తున్నారు, వ్యక్తుల గుర్తింపును క్లోన్ చేసి అచ్చం నిజమైన వీడియోల లాంటివి సృష్టిస్తున్నారు. వీటి ద్వారా ప్రజలను సులభంగా మోసం చేస్తున్నారు" అని ఆమె వివరించారు.




ఇలాంటి మోసాల నుంచి పెట్టుబడిదారులను కాపాడేందుకు సెబీ, ఎన్‌పీసీఐ కీలక చర్యలు చేపట్టాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా సెబీలో రిజిస్టర్ అయిన బ్రోకర్ల కోసం '.%ఎతీఎ%', మ్యూచువల్ ఫండ్ సంస్థల కోసం '.%ఎట%' అనే ప్రత్యేకమైన యూపీఐ హ్యాండిల్స్‌ను ప్రారంభించినట్లు వెల్లడించారు. ఇప్పటికే 90 శాతానికి పైగా బ్రోకర్లు, అన్ని మ్యూచువల్ ఫండ్స్ ఈ విధానాన్ని అమలు చేస్తున్నాయని చెప్పారు.

అంతేకాకుండా, 'సెబీ చెక్' అనే కొత్త ఫీచర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు. దీని ద్వారా పెట్టుబడిదారులు డబ్బు పంపే ముందే బ్రోకర్లు లేదా సంస్థల యూపీఐ ఐడీ, బ్యాంకు ఖాతా వివరాలను (అకౌంట్ నంబర్, ఐఎఫ్ఎస్‌సీ కోడ్) వెరిఫై చేసుకోవచ్చని సూచించారు. ఈ సదుపాయం వెబ్ పోర్టల్, సార్థి యాప్‌లో అందుబాటులో ఉంటుందని తెలిపారు.

ఫిన్‌టెక్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తోందని, ఆధార్, యూపీఐ, డిజిలాకర్ వంటివి ఆర్థిక కార్యకలాపాల స్వరూపాన్నే మార్చేశాయని అన్నారు. 1.3 బిలియన్ డాలర్లతో 'ఇండియా ఏఐ మిషన్' ప్రారంభించి భారత్ గ్లోబల్ ఏఐ రంగంలోకి దూసుకెళ్లిందని ఆమె గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ ఉత్పత్తులు, సేవలకు భారత్ ఒక గ్లోబల్ హబ్‌గా మారే సత్తా ఉందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. "బాధ్యతాయుతమైన నియంత్రణ అనేది పురోగతికి అడ్డుకట్ట కాదు, అది సురక్షితమైన ప్రయాణానికి సీట్‌బెల్ట్ లాంటిది" అని ఆమె వ్యాఖ్యానించారు.

# తెలంగాణపై టీడీపీ ఫోకస్..!

**అమరావతి అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**

అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ టీడీపీ నేతలు చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా తెలంగాణ టీడీపీకి కొత్త అధ్యక్షుడిని నియమించడం, రాష్ట్ర, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేయడం వంటి సంస్థాగత అంశాలపై చర్చించారు. ఇప్పటికే మండల అధ్యక్షుల నియామకానికి సంబంధించిన కసరత్తు పూర్తయిందని, దానిని వెంటనే పూర్తి చేయాలని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా, తెలంగాణలో పార్టీకి 1.78 లక్షల సభ్యత్వ నమోదు పూర్తయినట్లు నేతలు చంద్రబాబుకు వివరించారు. గ్రామ స్థాయి నుంచి కార్యకర్తలు ఉత్సాహంగా ఉన్నారని, సరైన నాయకత్వం అందిస్తే పార్టీని మళ్లీ క్రియాశీలంగా మార్చవచ్చని వారు ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం ఆలస్యమైతే, తాత్కాలికంగా ముఖ్య నేతలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కూడా వారు సూచించారు. నేతల అభిప్రాయాలను పూర్తిగా విన్న చంద్రబాబు, పార్టీ బలోపేతంలో భాగంగా రెండు మూడు రోజుల్లో 638 మండల కమిటీలు, డిజవిన్ కమిటీల నియామకం పూర్తి చేయాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. వీలైనంత త్వరగా కమిటీల నియామకం పూర్తి చేసి, పార్టీ కార్యకలాపాలను ముమ్మరం చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీని సమర్థవంతంగా నడిపించగల నాయకుడికే రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని ఆయన స్పష్టమైన సందేశం ఇచ్చారు. సుదీర్ఘ విరామం తర్వాత తెలంగాణ నేతలతో చంద్రబాబు సమావేశం కావడం పార్టీ వర్గాల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది.

ఈ సమావేశంలో పార్టీ నేతలు బక్కని నర్సింహులు, అరవింద్ కుమార్ గౌడ్, కంభంపాటి రామ్మోహన్, నన్నూరి నర్సిరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, నందమూరి సుహాసిని, ఆశోక్ గౌడ్, జోత్స్న, వాసిరెడ్డి రామనాథం, పొగాకు జైరామ్ తో పాటు పలువురు హాజరయ్యారు.

# కాంగ్రెస్‌లో 'దుమారం'!

(మొదటి పేజీ తరువాయి)

పుటేజీ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యాఖ్యలు మైక్‌లో రికార్డయి బయటకు రావడంతో వివాదం ఒక్కసారిగా భగ్గుమంది. ఇది కేవలం ఇద్దరు మంత్రుల మధ్య విభేదాలకు దారితీసినా.. 'మాదిగల ఆత్మగౌరవం' చుట్టూ తిరుగుతూ కులం రంగు పులుముకుంది. మంత్రి లక్ష్మణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం, దళిత సంఘాలు క్షమాపణకు అల్టిమేటం జారీ చేయడంతో ఈ ఎపిసోడ్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అంతర్గత సంక్షోభానికి దారితీసింది. పొరపాటును అంగీకరించకుండా 'ఇది బీఆర్ఎస్ కుట్ర' అంటూ పొన్నం చెప్పడాన్ని మంత్రి అడ్లూరి, ఆయన అనుచరులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇది పొన్నం అహంకార వైఖరికి నిదర్శనమనే అభిప్రాయం ఆ పార్టీలో వినిపిస్తోంది.

### అసలేం జరిగింది?

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా రహ్మత్ నగర్‌లో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ మీడియా సమావేశం నిర్వహించాల్సి ఉంది. అయితే, మంత్రి లక్ష్మణ్ కాస్త ఆలస్యంగా రావడంతో పొన్నం ప్రభాకర్ అసహనానికి గురయ్యారు. పక్కనే ఉన్న మంత్రి వివేక్ చెవిలో 'మనకు టైం అంటే తెలుసు.. జీవితమంటే తెలుసు.. వారికేం తెలుసు.. ఆ.. దున్నపోతు గానికి' అని గుసగుసలాడారు. మైకులు ఆన్‌లో ఉండటంతో ఈ వ్యాఖ్యలు స్పష్టంగా రికార్డయ్యాయి. ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో వివాదం మొదలైంది. సహచర మంత్రిని, అందులోనూ ఒక దళిత మంత్రిని ఉద్దేశించి బాడీ షేమింగ్ చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ఇది కేవలం లక్ష్మణ్‌కు జరిగిన అవమానం కాదని, మాదిగల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని ఎమ్మార్పీఎస్ వంటి సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి.

### క్షమాపణకు ససేమిరా..
### బీఆర్ఎస్ కుట్రంటూ ఎదురుదాడి

వివాదం ముదురుతున్నా మంత్రి పొన్నం ప్రభాకర్ తీరులో మార్పు రాలేదు. తప్పును అంగీకరించి క్షమాపణ కోరాల్సింది పోయి, ఎదురుదాడికి దిగారు. తన వ్యాఖ్యలను వక్రీకరించారని, ఇదంతా బీఆర్ఎస్ సోషల్ మీడియా చేస్తున్న కుట్ర అని ఆరోపించారు. 'అడ్లూరి వ్యాఖ్యలపై నేను స్పందించను. పీసీసీ అధ్యక్షులు నాతో మాట్లాడారు.. అదే ఫైనల్' అని చెప్పడం ద్వారా ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని చూశారు. అయితే, ఆయన వైఖరి.. సమస్యను మరింత జటిలం చేసింది. కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయకపోవడం పొన్నం అహంకారానికి నిదర్శనమని, ఆయనలోని దురుసుతనాన్ని ఇది బయటపెట్టిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. ఇదే సమయంలో ఈ వివాదాన్ని త్వరగా పరిష్కరించకపోతే, అది ప్రభుత్వ ప్రతిష్టకు తీవ్ర భంగం కలిగించడంతో పాటు పార్టీలోని సామాజిక తరగతుల మధ్య అగాధాన్ని పెంచే ప్రమాదం ఉందని పార్టీ సీనియర్ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### అధిష్ఠానానికి ఫిర్యాదు చేస్తా : అడ్లూరి

పొన్నం వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రంగా స్పందించారు. 'జరిగిన పొరపాటును ఒప్పుకొని క్షమాపణ చెబితే పొన్నంకు గౌరవం ఉంటుంది. మాదిగలు అంటే అంత చిన్న చూపా?' అని ఆయన ఆవేదన, ఆగ్రహం వ్యక్తం చేశారు. పొన్నం తన తప్పు తెలుసుకుంటాడని ఆశించానని, కానీ ఆయన మారకపోతే జరిగే పరిణామాలకు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అంతేకాకుండా, 'నేను మాదిగను కాబట్టే నాకు మంత్రి పదవి వచ్చింది. నేను మంత్రి కావడం, మా సామాజిక తరగతిలో పుట్టడం తప్పా?' అని ప్రశ్నించారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. మంత్రి వివేక్ తన పక్కన కూర్చోవడానికి కూడా ఇష్టపడటం లేదని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన వాపోయారు.

### సర్దుబాటుకు అధిష్టానం యత్నం

ఈ వివాదం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విబేధాలను మరోసారి బయటపెట్టింది. సొంత పార్టీ నేతలే పొన్నం వైఖరిని తప్పుబడుతున్నారు. జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శ్రేణులు సైతం లక్ష్మణ్‌కు మద్దతుగా నిలిచి, పొన్నం తీరును తప్పుబట్టాయి. బుగ్గారం మండల కాంగ్రెస్ నాయకులు పొన్నం వ్యాఖ్యలను ఖండించారు. మరో మంత్రి శ్రీధర్‌బాబు కూడా పొన్నం వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టారు. దాంతో రంగంలోకి దిగిన టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ ఇద్దరు మంత్రులతో మాట్లాడి వివాదాన్ని సద్దుమణిచే ప్రయత్నం చేశారు. మరోవైపు 24 గంటల్లో పొన్నం క్షమాపణ చెప్పాలని, లేదంటే ఆయన కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎమ్మార్పీఎస్ హెచ్చరించింది. పొన్నంను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలన్న డిమాండ్లు కూడా ఊపందుకున్నాయి. మొత్తం మీద, పొన్నం ప్రభాకర్ నోటి దురుసు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వానికి తలనొప్పిగా మారింది. ఈ వివాదాన్ని అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందో వేచి చూడాలి.

# వన్యప్రాణుల వారోత్సవ కార్యక్రమాలు




**మహానంది, అక్టోబర్7, (రిపబ్లిక్ న్యూస్):** వన్యప్రాణుల వారోత్సవాల సందర్భంగా నల్లమల అటవీ సమీప గ్రామాలలో అడవి శాఖ అధికారులు మంగళవారం అవగాహన సదస్సులు నిర్వహించారు. మహానంది మండల పరిధిలోని మహానంది, గాజులపల్లి గ్రామాలలో విద్యార్థులకు వ్యాస రచన,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. అంతకు ముందు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వన్యప్రాణుల వలన సమాజానికి కలిగే లాభాలను వివరించారు. గ్రామాలలో పోస్టర్లను అతికించారు. వన్యప్రాణుల ను వేటాడితే కఠినమైన చట్టాలగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేయింజ్ అధికారిని హైమావతి, చలమ రేయింజ్ సెక్షన్ అధికారి విజయవర్ధన్, రామకృష్ణ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాణాప్రతాప్, మద్దిలేటి స్వామి, బలరాముడు, శ్రీనివాసులు, పరమేశ్వరి,ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ప్రొటక్షన్ వాచర్లు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం



**మహానంది, అక్టోబర్7, (రిపబ్లిక్ న్యూస్):** రోడ్డుప్రమాదంలో గాయపడిన బాధితునికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించి పరామర్శించిన క్లస్టర్ ఇంచార్జి నరాల చంద్ర మౌళీశ్వర రెడ్డి. గత మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన నరసింహయ్య అనే వ్యక్తి బైక్ ప్రమాదంలో కాలు విరిగింది. నంద్యాల జి ఎస్ ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని మంగళవారం పరామర్శించినట్లు తెలిపారు.

## గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇంజక్షన్ గదిపై ప్రజల ఆందోళన



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్ వేయించుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం ఒకే ఇంజక్షన్ గది ఉండటంతో, స్త్రీలు, పురుషులు ఒకే చోట గుమిగూడుతున్నారు. ఈ క్రమంలో ఒక యువతికి ఇంజక్షన్ వేస్తున్నప్పుడు, జనం తోపులాటలో ఆమె చేతి నరం తెగి గాయపడింది. ఈ దుస్థితిని నివారించడానికి, స్త్రీలకు, పురుషులకు వేర్వేరు గదులు ఏర్పాటు చేయాలని ప్రజలు ఆసుపత్రి అధికారులను కోరుతున్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్





**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామంలో మంగళవారం నాడు,కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు నిర్మల వసంత కుమారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీబీ పర్యవేక్షకుడు ఇమ్రాన్ బాషా విద్యార్థుల నుద్దేశించి ప్రతి గ్రామంలో రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం,రాత్రి పూట చెమటలు,బరువు తగ్గిపోవడం,60 ఏళ్ళు పైబడిన వారు,పొగ త్రాగువారు, మద్యం సేవించు వారు, పౌస్తికాహార లోపం ఉన్న వారికి అందరికి టీబీ అవగాహన కార్యక్రమంలో భాగంగా నిక్షయ్ శిబిరలు ఏర్పాటు చేసి జన భగీదారి లో భాగంగా విద్యార్థులు ప్రజలకు టీబీ గురించి తెలియచేసి, టీబీ వ్యాధి గురించి ఉన్న మానసిక రుగ్మతను తీసివేయాలని, వీటితో పాటు ఎవరైనా నిరుపేద టీబీ రోగులకు గ్రామ స్థాయిలో దాతల సహకారంతో ప్రతి నెల పౌష్టికాహారం అందచేయాలన్నారు. గ్రామం లోని టీబీ వ్యాధిని జయించిన వారితో వారి అనుభవలను ప్రజలతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు హసి బున్నిసా, మద్దులేటి, వెంకటేశ్వర్లు, తదితర తర ఉపాధ్యాయులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వినీత, ఆశా వర్కర్ ప్రశాంతి ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఖండన. ఓర్వకల్లు మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం నిర్వహించారు. అనంతరం మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు బండమీది నారాయణ మాదిగ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ప్రాంగణంలో, ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయ్‌పై చెప్పు దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ చర్య, దేనినైనా సాధించడానికి మతాన్ని ఒక సాధనంగా ఉపయోగించవచ్చనే ప్రమాదకరమైన ధోరణిని సూచిస్తుంది.మన దేశ లౌకిక పునాదిని కూల్చివేసి, న్యాయవ్యవస్థను మతపరమైన ఆటబొమ్మగా మార్చడానికి ప్రయత్నించే శక్తులకు ఇది ఒక పరాకాష్ఠ,అత్యున్నత న్యాయస్థానంపై జరిగిన దాడి కేవలం ఒక సంఘటన కాదు, ఇది భారత రాజ్యాంగంపై మత వాదుల యుద్ధ ప్రకటన! లౌకిక పునాదిపై దాడి.మన రాజ్యాంగం ప్రకారం, రాష్ట్రం ఏ మతానికీ అనుకూలంగా ఉండదు, వ్యతిరేకంగానూ ఉండదు. ఖజురాహో ఆలయ విగ్రహం పునరుద్ధరణ పిటిషన్‌ను గవాయ్ కొట్టివేయడం ఈ లౌకిక సూత్రానికి నిదర్శనం. ఆ సమస్య ఆర్కియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా చట్ట పరిధిలోకి వస్తుందని చెప్పడం న్యాయపరమైనవిధితెలియజేశారుఅన్ని వ్యవస్థలలో ఇలాంటి దాడులు జరుగుతూనే ఉన్నాయి. వీటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. భారత ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠినమైన చట్టాలు తీసుకురావాలని మండల ఎమ్మార్పీఎస్ నాయకులు శ్రీను మాదిగ మరియు ఉయ్యాలవాడ రామకృష్ణ మాదిగ తెలియజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం-చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కోరిన మేరకు ఏపీలో మొట్టమొదటిసారిగా "పి4"మార్గదర్శికి నిరుపేద వృద్ధ దంపతుల ఇంటి నిర్మాణానికి శ్రీకారం

## చుట్టిన సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు



**పాములపాడు అక్టోబర్ 7 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామానికి చెందిన దివంగత తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గాండ్ల. టేకూరి కృష్ణుడు కుమారుడు నిత్య సమాజ సేవకుడు %ఁ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరావు ఏపీలో మొట్టమొదటిసారిగా పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు కార్యక్రమానికి బానకచర్ల గ్రామంలోనీ, ఒక నిరుపేద వృద్ధ దంపతుల కుటుంబాన్ని దత్తత తీసుకొని, ఇంటి నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వివరాల్లోకి వెలితే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ %ఁ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు సింగపూర్ పర్యటనలో సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావుకు పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు పథకం కింద ఒక నిరుపేద కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరడం జరిగింది. వారు కోరిన విధంగా వరల్డ్ హ్యూమన్ రైట్స్ అవార్డు గ్రహీత డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు దానిని వెంటనే అమలు చేయాలని పూనుకొని, ఒక నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టించాలని నిర్ణయం తీసుకొని, బానకచర్ల గ్రామానికి చెందిన సుంకురూ.రామారావు అను వృద్ధ దంపతులకు ఎంపిక చేసుకోవడం జరిగింది. ఈరోజు ప్రపంచ నివాస దినోత్సవం రోజున వారి ఇంటి నిర్మాణ పూజ కార్యక్రమంలో పాల్గొని, నిరుపేద వృద్ధ దంపతులకు ధైర్యంగా ఉండాలని, మీకు అండగా నేను ఉంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ సమావేశ సేవకుడు డాక్టర్ టేకురి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదరిక నిర్మూలన కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 మార్గదర్శి బంగారు కుటుంబాలు కార్యక్రమమని అన్నారు. ఈ పి4 ద్వారా ఎవరైనా మంచి సేవా గుణము కలిగిన ఉన్నత స్థానంలో ఉన్న వారు ఒకరు ఒక నిరుపేద కుటుంబాన్ని దత్తత వారి ఆర్థిక పురోగతిని పెంచి ధనవంతులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్య ఉద్దేశం అన్నారు. కనుక అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరూ ఒక నిరుపేద కుటుంబాన్ని దత్తత తీసుకొని వారి జీవన నైపుణ్యాలను పెంచడానికి సహకారమందిస్తే మన ఆంధ్రప్రదేశ్ స్వర్గాంధ్రగా విరజిల్లుతుందన్నారు. దివ్య ఖురాన్ లో, వేదాలు ఉపనిషత్తులలో, బైబిల్లో చెప్పిన విధంగా ఆకలితో ఉన్న వారికి పట్టెడు అన్నం పెట్టమని ఉందన్నారు. మనము పేదలకు సహాయం అందిస్తే, ఆ దేవుడు కూడా మనకు పది రెట్లు ఆదాయం వచ్చే విధంగా సంతృప్తిని ప్రసాదిస్తాడని అన్నారు. ఈ విధంగా ఉన్నవారు లేనివారికి సహాయం చేస్తే మన రాష్ట్రంలో కాదు, మన దేశంలో, ప్రపంచంలో పేదల ఆకలి చావులు ఉండమన్నారు. అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందులో నేనుండాలని నేను జీవితాంతం కోరుకుంటానన్నారు. అందుకోసమే నేను గత 21 సంవత్సరాలుగా మా వేంపెంట గ్రామము మొదలుకొని సింగపూర్ దేశం వరకు రాజకీయాలకు అతీతంగా, కుల మతాలకతీతంగా పేదరిక నిర్మూలన కోసం, పేదల అభ్యున్నతి కోసం అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిరంతరం చేస్తున్నానన్నారు ఈ కార్యక్రమంలో హాజరైన తెలుగుదేశం పార్టీ మండల,గ్రామ నాయకులు, గ్రామ ప్రజలు అంతర్జాతీయ సమాజ సేవకుడు %ఁ% సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి. నాగేశ్వరరావు గొప్ప సేవాగుణానికి అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయన గొప్ప గొప్ప పదవులు చేపట్టి పేదలందరికీ ఆపద్బాంధవుడిగా ఆపన్నాస్తాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులుబండ్లమూరీ.చంద్రశేఖర్, చిట్టి.నాగార్జున రెడ్డి, అంబరపు.నారాయణ గౌడ్, నాగేశ్వర రావు, గోపాల్ రెడ్డి,గట్టు.లింగేశ్వర్ గౌడ్, మోతే. శివలింగం, బోనపల్లె.సత్యరాజ్, సుబ్బారావు, బోనపల్లె.వినయ్ కుమార్, బొమ్మ.రాజేష్, తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పర్యటించడం జరిగింది.

# ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ పూర్తి స్థాయిలో విడుదల చేయాలి

## .:-పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి



**నందికొట్కూరు అక్టోబర్-7 రిపబ్లిక్ న్యూస్:-** రాష్ట్ర వ్యాప్తంగా 6400 కోట్ల రూపాయలు బకాయిల్లో ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం 400 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకోవడం సిగ్గుచేటని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి పి.మర్రిస్వామి అన్నారు. అనంతరం నందికొట్కూరు తహసిల్దార్ కి నాయకులతో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి- పి.మర్రిస్వామి మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 6400 కోట్లు ఉంటే కేవలం ఉంటే 400 కోట్లు మాత్రమే విడుదల చెయ్యడం సరికాదని పూర్తి బకాయిలు చెల్లిస్తే ఏ ఒక విద్యార్థికి సమస్య రాకుండా ఉంటుందని వారన్నారు. అదేవిధంగా 400 కోట్లు పడడంలో ఏ విద్యా వ్యవస్థ విద్యార్థుల భవిష్యత్తుకు ముందుకు సాగేటువంటి పరినామం కనిపించట్లేదని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థలు ఎంతో అవస్థలు పడుతున్నారు అని విద్యార్థులకు, విద్యాసంస్థలకు ఎలాంటి ఇబ్బందులు కలువకుండా విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలంటే ఎన్నికల సమయంలో చెప్పినటువంటి హామీలను అమలు చేయాలని పూర్తి రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పిడిఎస్యు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డివిజన్ అధ్యక్షులు జబీబుల్లా, సహాయ కార్యదర్శి అబ్రార్ విద్యార్థులు సమీర్,అభి,శివ,అబ్బు, అరవింద్,తదితరులు పాల్గొన్నారు.

# ఆశవర్కర్లసమస్యలుపరిష్కరించాలి

## -ఓర్వకల్లు,సిఐటియు నాయకులు యస్.షాజహాన్



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 6,(రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం నాడు ఓర్వకల్లు మండలం నన్నూరు గ్రామం పిహెచ్సి దగ్గర ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు ఎస్ షాజహాన్ పాల్గొని వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కుటమి ప్రభుత్వాలు బడా కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసే పనిగా పెట్టుకున్నరన్నారు ఎంతో కీలకమైన వైద్య రంగంలో పనిచేసే ఆశా వర్కర్ల సంక్షేమాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా వదిలి వేశారని అన్నారు మారుమూల ప్రాంతాలకు సైతం ఇంటింటికీ తిరిగి వైద్య సేవలు అందిస్తున్న ఆశా లకూ గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న గుర్తింపు లేదన్నారు ఆశలకు రోజురోజుకు పని భారం పెంచుతూ బానిసలు చేసిందన్నారు ఎన్ సి డి సర్వే ఇతర పనులన్నీ ఆశ వర్కర్లే చేయాలని లేనియెడల మిమ్మల్ని తొలగిస్తామని బెదిరింపులు గురి చేస్తున్నారన్నారు గతంలో చదువుతూ నిమిత్తం లేకుండా అశాలు గా నియమించుకున్నారని సర్వే పేరుతో ఇతర పనులు చేయాలని ప్రభుత్వాలు ఇబ్బందులు గురిచేస్తున్నాయన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కనీస వేతనం చెల్లించాలని అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని ఫైవ్ జి మొబైల్స్ సిమ్ కార్డులు ఇవ్వాలని దహన సంస్కారులకు 20000 రూపాయలు ఇవ్వాలని పీహెచ్సీలకు వెళ్లిన సందర్భంలో చెల్లించాలని ANMఅలాగే GNM చదువుకున్న ఆశలకు పర్మినెంట్ నియమకలప్పుడు ప్రధానత ఇవ్వాలని పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశల నియమకం చేపట్టాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశలు పెద్ద ఎత్తున పోరాటానికి సిద్ధం అవుతామన్నారు ఈ కార్యక్రమంలో ఆశాల నాయకురాళ్ళు కాంతమ్మ సరోజా పి హెచ్ సి కార్యదర్శి సుసిల పార్వతి సూజాత వై.రేణుక లు అలాగే పెద్ద ఎత్తున ఆశలు పాల్గొన్నారు

## గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇంజక్షన్ గదిపై ప్రజల ఆందోళన

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్ వేయించుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం ఒకే ఇంజక్షన్ గది ఉండటంతో, స్త్రీలు, పురుషులు ఒకే చోట గుమిగూడుతున్నారు. ఈ క్రమంలో ఒక యువతికి ఇంజక్షన్ వేస్తున్నప్పుడు, జనం తోపులాటలో ఆమె చేతి నరం తెగి గాయపడింది. ఈ దుస్థితిని నివారించడానికి, స్త్రీలకు, పురుషులకు వేర్వేరు గదులు ఏర్పాటు చేయాలని ప్రజలు ఆసుపత్రి అధికారులను కోరుతున్నారు.




# ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి

## -ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



**ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక తెలుగుదేశం కార్యాలయం నందు పట్టణ అధ్యక్షుడు మాచాని మహేష్ ఆధ్వర్యంలో శ్రీ వాల్మీకి మహర్షి గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో వాల్మీకి నాయకులు, తెలుగుదేశం పట్టణ కమిటీ సభ్యులు, కౌన్సిలర్లు, ఇన్ చార్జ్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ బస్సు బోల్తా

## -ప్రయాణికులకు తప్పిన ప్రమాదం




**ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

మంగళవారం ఉదయం హైదరాబాద్ నుంచి కర్నూలు జిల్లా ఆదోనికి వస్తున్న శ్రీనివాస ట్రావెల్స్కు చెందిన ప్రైవేట్ బస్సు ఎమ్మిగనూరు సమీపంలో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాద సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. అదృష్టవశాత్తు ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడటంతో పెను ప్రమాదం తప్పింది. అతివేగమే ఈ ప్రమాదానికి కారణమై ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## గవర్నమెంట్ హాస్పిటల్ లో ఇంజక్షన్ గదిపై ప్రజల ఆందోళన

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఇంజక్షన్ వేయించుకోవడానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కేవలం ఒకే ఇంజక్షన్ గది ఉండటంతో, స్త్రీలు, పురుషులు ఒకే చోట గుమిగూడుతున్నారు. ఈ క్రమంలో ఒక యువతికి ఇంజక్షన్ వేస్తున్నప్పుడు, జనం తోపులాటలో ఆమె చేతి నరం తెగి గాయపడింది. ఈ దుస్థితిని నివారించడానికి, స్త్రీలకు, పురుషులకు వేర్వేరు గదులు ఏర్పాటు చేయాలని ప్రజలు ఆసుపత్రి అధికారులను కోరుతున్నారు.



# నీట్ పరీక్ష లో సీట్ సాధించిన గుత్తి మండలం శ్రీపురం గ్రామం విద్యార్థి

## శ్రీపురం గ్రామం నుంచి నీట్ పరీక్ష పొందిన మొదటి విద్యార్థి గా ఘనత





**గుత్తి అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుత్తి మండలం శ్రీపురం (కొజ్జేపల్లి) గ్రామానికి చెందిన బత్తిన పెద్ద కోదండ రాముడు మరియు బత్తిన చంద్రకళ కుమారుడు బత్తిన కోదండ రాముడు నీట్ ఎంట్రన్స్ పోటీ పరీక్షల లో మొదటి ప్రయత్నం లోనే సీట్ ను సాధించడం జరిగినది. 720 మార్కుల కు గాను 414 మార్కులు సాధించి రేణిగుంట బాలాజీ మెడికల్ కాలేజీలో సీట్ పొందడం .ఈ గణతను సాధించిన మొదటి శ్రీపురం గ్రామం విద్యార్థి గా అందరి మన్ననలు పొందాడు.ఈ విషయం తెలిసిన బందు మిత్రులు మరియు గ్రామ పెద్దలు నీట్ పరీక్షల లో సీట్ సాధించిన కోదండ రాముడు ని అభినందిస్తూ,చిరు సత్కారం గా పూల మాలలు శాలువాలతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేసి, రాబోవు భవిష్యత్ విద్యార్థులు ఇలాగే మరెన్నో విజయాలు సాధించాలని తమ ఆనందాన్ని కోదండ రాముడి తొ పంచుకున్నారు... కోదండ రాముడు విద్యాభ్యాసం 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు ఎంపిపి స్కూల్ శ్రీపురం గ్రామం లో అలాగే 6 వ తరగతి నుండి 10 వ తరగతి వరకు గుత్తి మోడల్ స్కూల్ లో మరియు ఇంటర్ మొదటి మరియు రెండవ సంవత్సరం విజయవాడ భవిష్య జూనియర్ కాలేజ్ లొ అభ్యసించడం జరిగింది.ఈ అభినందన కార్యక్రమానికి శ్రీపురం గ్రామ పెద్దలు మల్లయ్య యాదవ్ , సంజప్ప, వెంకటేష్, రాముడు నెట్టికంటయ్య, సుంకన్న, నారాయణ, ఓబులేసు, లక్ష్మీనారాయణ, సోము మరియు విద్యార్థి బందు మిత్రులు ఆనందం వ్యక్తం చేశారు

# రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలకు శకునాల పాఠశాల విద్యార్థులు



**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**

ఓర్వకల్లుమండలం శకునాల గ్రామంలో మంగళవారం నాడుజిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్ జి ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా జట్ల ఎంపిక పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభాపాటవాలన ప్రదర్శించి జిల్లా జట్లకు ఎంపికైనట్లు ఓర్వకల్ మండల పరిధిలోని శకునాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుని సునీత తెలిపారు.

మంగళవారం ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.ప్రభుత్వం కల్పిస్తున్న మూడు శాతం స్పోర్ట్స్ కోటా కింద భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవచ్చని కోరారు. రాష్ట్రస్థాయి పోటీలలోనూ విద్యార్థులు క్రీడల్లో రాణించి పథకాలు సాధిస్తే పాఠశాల తరపున వారికి ప్రోత్సాహకాలను ప్రకటిస్తామన్నారు. అనంతరం వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ భాష నరసింహులు మాట్లాడుతూ కర్నూలు నగరంలోని అవుట్డోర్ స్టేడియంలో సోమవారం జరిగిన రగ్బీ అండర్ 14 బాలుర విభాగంలో మణిజయవర్ధన్, బాలికల విభాగంలో వెంకట హేమ, ఎంపిక కాగా అండర్ 17 విభాగంలో ప్రసన్న రాణి ఎంపికయ్యారు. అండర్ 17 బాలికల విభాగంలో స్టాండ్ పైగా మాధవి ఎంపికయ్యారు.

అలాగే సెప్టెంబర్ 15వ తారీఖున నిర్వహించిన నెట్ బాల్ అండర్ 14బాలికలవిభాగంలోఉమామహేశ్వరి ఎంపికయ్యారన్నారు. రైఫిల్ షూటింగ్ అండర్ 14 బాలుర విభాగంలో బి మణి జయవర్ధన్, బి లిథిన్,బాలికల విభాగంలో లిస్మిత ఎంపికయ్యారని తెలిపారు. అండర్ 17 బాలుర విభాగంలో బి చిన్న రాముడు స్టాండ్ బైగా,బాలికల విభాగంలో సైదాబీ, ప్రశాంతి ఎంపిక కాగా అండర్ 19 బాలికల విభాగంలో ఇంద్రావతి, మనీషా, శ్వేత, భూమిక, రేణుక, బాలుర విభాగంలో బి మణిదీప్ ఎంపికయ్యారని తెలిపారు. వీరు త్వరలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా జట్లకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ఎంపికైన విద్యార్థిల తో పాటు వారికి క్రీడల్లో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు మహమ్మద్ భాష, నరసింహులు ను పాఠశాల ప్రధానోపాధ్యాయిని సునీత,ఉపాధ్యాయ తర సిబ్బంది అభినందించారు.

# పేదవాళ్లకు ఇంటి స్థలాలు ఇవ్వాలి




**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం నాడు,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఇంటి స్థలాల సాధన సమితి ఆధ్వర్యంలో నగరంలోని శ్రీ రామచంద్ర నగర్ సచివాలయం ముందర ధర్నాఈ సందర్భంగా రామచంద్ర నగర్ భారత కమ్యూనిస్టు పార్టీ జెండా నుండి,శ్రీ రామచంద్ర నగర్ సచివాలయం వరకు ర్యాలీగా వచ్చి ధర్నా నిర్వహించడం జరిగింది, ఈ ధర్నా కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూల్ నగర సహాయ కార్యదర్శి దంబళం శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కర్నూలు నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథులుగా వచ్చేసి ఈ విధంగా మాట్లాడారు, ఇంటి స్థలం లేని ప్రతి పేదవాడికి రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని అది కూడా నివాసయోగ్యమైనటువంటి ప్రాంతాలలో ఇంటి స్థలం ఇవ్వాలని గత ప్రభుత్వాలు ఇందిరమ్మ గృహాలు కట్టించి వదిలేయడం జరిగినది, వాటి పట్టించుకున్న దాఖలాలు లేదు టిడికో గృహాల పేరుతో కూడా ఇల్లు నిర్మించారుఅని ఇప్పటిదాకా పేదలకు సొంతింటి కల నెరవేరలేదు లబ్దిదారులకు గృహము అందలేదని అక్కడ అరకోరా ఉన్నవారికి కూడా మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడతున్నారుఅని జగనన్న కాలనీ పేరుతో కర్నూలు నగరానికి 20 కిలోమీటర్ల దూరంలో పసుపుల రుద్రవరం గ్రామాలు దాటిన తర్వాత కర్నూలు నగర పేదలకు ఒక సెంటు స్థలం మాత్రమే పట్టా ఇచ్చి గత ప్రభుత్వం చేతులు దులుపుకున్నారు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం మేము అధికారంలోకి వస్తే పట్టణ ప్రాంతంలో ఇంటి స్థలము లేని పేదలకు రెండు సెంట్లు ఇంటి స్థలం ఇస్తామని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు చెప్పి ఉన్నారు కావున ప్రభుత్వం ఇప్పటికే క్యాబినెట్ ఆమోదం పొంది జీవోలు కూడా జారీ చేసింది, అని ప్రభుత్వం చెప్పింది కదా మాకు ఇంటి స్థలం కావాలని సచివాలయం దగ్గరికి వెళితే కొంతమంది సచివాలయం అధికారులు మాకు ఇంకా ప్రభుత్వం నుండి ఎలాంటి ఆదేశాలు రాలేదని వచ్చిన తర్వాత రండి అని పేదలను వెనక్కు పంపుతున్నారు సచివాలయాలు అధికారులు కొందరు మాత్రమే అర్జీలు స్వీకరిస్తున్నారుఅని కావున పేదల పక్షాన పోరాటం చేసి భారత కమ్యూనిస్టు పార్టీగా నగరంలోని సచివాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగినదిఅని తమరు పెద్ద మనసుతో పేదలు ఇచ్చే ఇంటి స్థలం ఆర్జీలను స్వీకరించి వారికి స్థలం వచ్చేటట్టు చూడాలని అధికార పార్టీ నాయకులు కొంతమంది పేదలకు అందాల్సిన పథకాలు అందకుండగా అడ్డుకుంటున్నారు,అలాంటి వారి ఉచ్చులో పడకుండగా నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని చిన్న సుంకణ కాలనీ లావణ్య నగర్ కస్తూరి నగర్ సవారి తోట ఈ ఏరియాలలో చాలామంది కూలీ పని చేసుకుని జీవించే వారే ఇక్కడనే చాలామంది పేదవారు అని ఇక్కడ నివసిస్తున్న పేద ప్రజలందరికీ రెండు సెంట స్థలం ఇవ్వాలని అన్నారు ఈ ధర్నా కార్యక్రమంలో పార్టీ నగర కార్యవర్గ సభ్యుడు నాగరాజు ఇంటి స్థలాల సాధన సమితి కర్నూలు నగర కన్వీనర్ రబియా పార్టీ నగర సమితి సభ్యులు నూర్జహాన్ అల్లాబి మునెమ్మ బి రాముడు, శివమ్మ మరియమ్మ ఆదాము కాలనీవాసులు పాల్గొన్నారు

# మేనేజర్ నిర్లక్ష్యంతో పసిబిడ్డ మృతి

**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):**

నవజాత శిశువు మరణించడానికి శిశు గృహ మేనేజరే కారణం. ఆమె నిర్లక్ష్యం వల్ల ఓ పసి ప్రాణం పోయింది. ఈ ఘటనపై రాష్ట్ర స్త్రీ శిశు శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మేనేజర్ దీప్తి పై మండిపడినట్లు తెలిసింది.విధులను సక్రమంగా నిర్వర్తించకుండా ఇష్టా రాజ్యాంగా వ్యవహరిస్తున్నా కూడా అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. నవజాత శిశువు ఆకలితో అలమటించి మరణం పాలయ్యాడు. మరణించక ముందు ఆ పసికందు ఏడుపులు మేనేజర్ దీప్తి కి సోషల్ వర్కర్ లక్ష్మీదేవికి వినపడలేదా... కనపడలేదా.. పసి ప్రాణం అంటే లెక్క లేదా .... ఎందుకింత నిర్లక్ష్య ధోరణి. పాల కోసం గుక్క పట్టి ఏడ్చిన ఏడుపులు ఎందుకు వారికి వినపడలేకపోయాయి. ఆ ఏడుపులను మేనేజర్ దీప్తి ఎందుకు పట్టించుకోవడం లేదు. ఆ నవజాత శిశువు బ్రతికుండడం ఆమెకి ఇష్టం లేదా..మరి ఎందుకు అన్యాయంగా చంపేశారు. రాష్ట్ర వ్యాప్తంగా నవజాత శిశువు మరణం సంచలనమైంది. దీంతో ఏకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విషయంపై సీరియస్ గా ఉన్నాడు. వీటిపై విచారణ చేయాలని డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డిని నియమించాడు. డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి పసికందు మరణానికి కారణమైన మేనేజర్ దీప్తిని ఎందుకు సస్పెండ్ చేయలేదనేది అర్థం కాని ప్రశ్నగానే మిగిలిపోయింది. మేనేజర్ దీప్తి పై అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు. అసలు శిశు గృహలో ఏం జరుగుతోంది. ఏ కారణం చేత ఆ పసికందు చనిపోయాడు. గుక్క పట్టి ఏడ్చిన సమయంలో మేనేజర్ దీప్తి, సోషల్ వర్కర్ లక్ష్మీదేవి సహాయకులు వీరు మొత్తం ఎక్కడికి వెళ్లారు. ఆ పసికందు ఏడుపులను వీరు ఎందుకు పట్టించుకోలేదు. కారణాలేంటి. మేనేజర్ దీప్తి సోషల్ వర్కర్ లక్ష్మీదేవికి ఎందుకు పడదం లేదు. వారు ఎందుకు గొడవపడ్డారు. ఏకంగా శిశు గృహలోనే చెప్పులతో కొట్టు కున్నారు. రెండు వర్గాలుగా విడిపోయి శిశు గృహలో విధులు నిర్వహిస్తున్న కూడా ఈ విషయంపై ఐసిడిఎస్ పిడి నాగమణి ఎందుకు మౌనంగా ఉండాల్సి వచ్చింది. శిశు మరణం తరువాత జువెనైల్ చట్టం ప్రకారం శిశువు మృతి చెందితే పంచ నామాలను చేసేందుకు పోలీసులుకు గాని రెవెన్యూ అధికారులకు గానీ సమాచారం ఎందుకు ఇవ్వ లేదనే




విషయం ప్రశ్నార్థకంగా మిగిలింది. అంటే శిశు గృహలో ఇష్టసారం విధులు నిర్వర్తించినా చర్యలు ఉండవు. పసి ప్రాణం పోయినా కూడా చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఆఖరికి పసిప్రాణాన్ని పూడ్చేసినా కూడా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారే తప్ప బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదనే దానిపై జిల్లావ్యాప్తంగానే కాక రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడానికి కారణాలేంటి. మేనేజర్ దీప్తికి రాజకీయ అండదండలు ఏమైనా ఉన్నాయా.... ఎవరు ఆమెను కాపాడుతున్నారు. అసలు ఆమె వెనక ఎవరు న్నారనేది ఇప్పటివరకు ప్రశ్నార్థకంగానే మిగిలింది. ఆమె రాజకీయ అండతోనే ఇదంతా చేస్తోంది అనడంలో సందేహం లేదు. ఆరోగ్యంగా ఉన్న బిడ్డ చనిపోయాడు. చనిపోయిన బిడ్డకు పంచ నామాలు చేశారు. అంటే విధి నిర్వహణలో అలసత్వం, గొడవలు ఈర్ష ద్వేషాలతో పాపం పసి బిడ్డని నిర్దాక్షణంగా చంపేశారు. అయినా అధికారులలో చలనం చచ్చిపోయింది. మేనేజర్ దీప్తిపై చర్యలు లేకపోవడానికి అసలు కారణాలేంటో వేచి చూడాల్సిందే..

ఐసిడిఎస్ పిడి నాగమణి తో పాటు ఐసిడిఎస్ అనుబంధ సంస్థ అయిన సమగ్ర బాలల పరిరక్షణ సమితి నిర్వాకం అధ్వానంగా మారిందనే చెప్పవచ్చు. నెల క్రితం నవజాత శిశు వుని శిశు గృహానికి తీసుకొచ్చినప్పుడు 1.7 కిలోలు ఉన్నాడని ఆ నెల తర్వాత నవజాతి శిశువు 2.71 పైగా పెరిగాడని సిబ్బంది వెల్లడించిన విషయం తెలిసిందే. బాగా గ్రోత్ పెరిగిన శిశువు ఎందుకు చనిపోయాడు, ఎలా చనిపోయాడో కారణాలైతే సిబ్బంది బయటకు పొక్క కుండా మౌనంగా ఉండిపోయారు.అయితే శిశు గృహ పర్యవేక్షణ పిడి నాగమణి గాలికొదిలేసారా.... అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

-నవజాత శిశువు మరణంతో జిల్లానే కాక రాష్ట్రం ఒక్క సారిగా ఉలిక్కిపాటుకు గురైంది. నెలలు నిండిన నవజాత శిశువు మృతి ఘటన అందరినీ కలచివేసింది. పోయిన ప్రాణాన్ని తీసుకురాగలమా.... బ్రతికున్నప్పుడే కంటికి రెప్పలా కాపాడాల్సిన వారే చంపేస్తుంటే ఆ పసిప్రాణాలకు మరి దిక్కెవరు. ప్రభుత్వ అధికారులు పొంతన లేని సమాధానాలతో దాటవేస్తున్నారే తప్ప. బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో .... ఆలోచనలో పడ్డారు ఎందుకో...

శిశు గృహలో మేనేజర్ నిర్లక్ష్యం వల్ల ఓ పసిబిడ్డ ప్రాణం వదిలింది. ఎలాగైనా దీనిని కప్పిపుచ్చాలనే దురుద్దేశంతో శిశు వును పూడ్చేశారు. శిశు గృహలో మేనేజర్ దీప్తికి,సోషల్ వర్కర్ లక్ష్మీదేవికి గొడవలు రావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. శిశువు మృతి పై సుమోటోగా వ్యవహరించి దర్యాప్తునకు తగిన చర్యలు తీసుకోనున్నారు.

# గుత్తి లో ఘనంగా వాల్మీకి జయంతి.

## పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్.





**. గుత్తి అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్ లో గల వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో రామాయణ రచయిత ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు.గుత్తి వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు.ముందుగా వారికి వాల్మీకి సోదరులు మరియు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు.అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎన్నో యుగాలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒక మహానుభావుడు అని రామాయణాన్ని రచించి రాముడు చరిత్రను యావత్ భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నతుడు వాల్మీకి మహర్షి అని ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే దేవుడు కాదని అన్ని కులాలు అన్ని మతాలకు సంబంధించినటువంటి మహోన్నమతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలు నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో యువనేత గుమ్మనూరు ఈశ్వర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన,పిల్లెలి సుధాకర్,పిల్లెలి కృష్ణయ్య,కొనకొండ్ల సూరి,బండగేరు రవి,రైటర్సుంకన్న రామకృష్ణ,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ సుంకన్న,కోనంగి కృష్ణ,బోర్వెల్ నాగరాజు,జిలాన్,కంబగిరి,మహిళ నాయకురాలు సునీత,శ్రీదేవి,గుత్తి పట్టణం మరియు గుత్తి మండల వాల్మీకి సోదరులు మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకులకు తీవ్రగాయాలు



**ఏమ్మిగనూరు, అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):**

ఎమ్మిగనూరు పట్టణ శివారులో మంగళవారం జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. వెంకటేష్ (ఇంటర్ విద్యార్థి) మదన్ సింగ్ (గోబీ సెంటర్ ఉద్యోగి)లను చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


# భారత ప్రధాన న్యాయమూర్తి పై దాడి హేయం

## ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్( ఐలు): నిరసన




**అనంతపురం ప్రతినిధి, అక్టోబర్ 07, (రిపబ్లిక్ న్యూస్):** సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్ పై జరిగిన దాడి హేయమైందని న్యాయవాదులు ఖండించారు. అనంతపురం న్యాయవాదులు న విధులు బహిష్కరించి నిరసన తెలియజేశారు. అదేవిధంగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో దాడిని ఖండిస్తూ మంగళవారం అనంతపురం జిల్లా కోర్ట్ ఎదుట ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఈ వెంకట్ రాముడు , స్పోర్ట్స్ సెక్రటరీ విజయభాస్కర్ మరియు ఐలు అధ్యక్ష కార్యదర్శులు వీరమాసప్ప,సతీష్ మాట్లాడుతూ భారత అత్యున్నతమైన న్యాయస్థానంలో ఉండే ప్రధాన న్యాయమూర్తి పైనే దాడి జరిగితే సాధారణ ప్రజలకు ఏమి రక్షణ ఉంటుందని, ఈ దాడితో యావత్తు భారతం ఆందోళనకు గురైందన్నారు. ఇది భారత రాజ్యాంగంపై దాడిగా అభివర్ణించారు. ఇటువంటి చర్యలు జరగకుండా చూసుకోవాలని అటువంటి వ్యక్తి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత ఆలోచన విధానాలతో స్వతంత్ర ప్రతిపత్తి కలిగినటువంటి న్యాయ వ్యవస్థ పైన న్యాయమూర్తుల పైన దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రజాతంత్ర వాదులు ఈ దాడిని ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు ఉపాధ్యక్షులు మల్లేష్ గౌడ్, జి సి ప్రకాష్, నాయకులు,పురుషోత్తం, అశోకు,గిరీష్ లక్ష్మణ్, భరత్, సీనియర్ అడ్వకేట్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు వాల్మీకి మహర్షి




**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):**

ఆదికవి వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు మంగళవారం ఘనంగా జయంతి వేడుకలో నిర్వహించారు.ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ , రాష్ట్ర కార్యదర్శి సందిరెడ్డి శ్రీనివాసులు , రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కణంపల్లి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి భారత ప్రథమ కవి, ఆదికవిగా మహోన్నతమైన రామాయణం రచించి ప్రపంచానికి నీతి, ధర్మం, ప్రేమ, త్యాగం వంటి మానవ విలువలను చూపించారు.ఆయన జీవితం మనకు ఒక గొప్ప స్ఫూర్తి, కర్మతో మనిషి తన జీవితాన్ని మార్చుకోగలడనే సత్యాన్ని ఆయన నిరూపించారన్నారు.ఆయన స్ఫూర్తితో మనమందరం న్యాయం, నీతి, సమానత్వ మార్గంలో ముందుకు సాగుదామన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి , బిజెపి జిల్లా ఉపా అధ్యక్షులు పామిశెట్టి నాగరాజు, లలిత్ కుమార్, పెద్దన్న, బోయ లక్ష్మణ్, అయ్యన్న , చంద్రమోహన్ రెడ్డి, చక్రధర్ యాదవ్, కాటమయ్య,, వీరనారాయణ,చిరంజీవి, వడ్డే శ్రీనాథ్, నాగరాజు, చంద్రశేఖర్, గణేష్, రవికుమార్, సోమయ్య, తేజ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
బుధవారం 8 అక్టోబర్ 2025

# సీఎం సహాయనిధి నుండి రూ.2 లక్షల చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట, అక్టోబర్ 7: (రిపబ్లిక్ న్యూస్)**



కె.అగ్రహారం గ్రామానికి చెందిన 9 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన మొత్తం రూ. 2,00,000/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం స్వయంగా తమ నివాసంలో అందజేశారు. ఇటీవలి కాలంలో అనారోగ్యం తో బాధపడిన లబ్ధిదారులు, ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన తర్వాత, అధిక వైద్య ఖర్చులను భరించలేక ప్రభుత్వ సహాయానికి దరఖాస్తు చేశారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సిఫార్సు ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం సత్వరమే స్పందించి నిధులను మంజూరు చేసింది.ఎమ్మెల్యే వ్యాఖ్యలు: ప్రజల ఆరోగ్యం అత్యంత ప్రాముఖ్యమైనది. అవసరమైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సహాయం అందేలా మా వంతు కృషి కొనసాగిస్తాం," అని అన్నారు శ్రీరాం రాజగోపాల్.లబ్ధిదారుల ధన్యవాదాలు:చెక్కులు అందుకున్న లబ్ధి దారులు తమ కష్టసమయంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామస్తులు కూడా ఈ సందర్భా న్ని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలోపాల్గొన్నవారు:గుండ్ల కృష్ణారావు, అనుమాల వేదాద్రి, గంగరాజు, అయ్యప్ప, ఆవుల సాయి, బొడ్డు జయ, కారుపాటి వినోద్, షేక్ ఆల్ సైదా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చందర్లపాడు మండలంలో 2.5 కోట్ల రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన

**ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం చందర్లపాడు మండలంలో ?2.5 కోట్ల వ్యయంతో చేపట్టబోయే రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నాబార్డ్ (%చీూదీూ=ణ%) నిధులతో ఈ పనులు అమలవు తున్నాయని ఆమె తెలిపారు.ఈ సందర్భంగా ముప్పాళ్ళ ఏటూరు రోడ్డు వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తోంది. మెరుగైన రవాణా సదుపాయాల ద్వారా గ్రామాల మధ్య అనుసంధానం బలోపేతం అవుతుంది. ఇది గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి దోహదం చేస్తుంది," అని పేర్కొన్నారు.



నిర్మాణం చేపట్ట బడే ప్రధాన రోడ్లు:
తోట రావులపాడు నుండి చింతలపాడు వరకు: 4.25 కిలోమీటర్ల పొడవున సిమెంట్ కాంక్రీట్ (%జజ%) మరియు బిటుమినస్ (%దీ%) రహదారి.
చందర్లపాడు నుండి పాటైంపాడు వరకు: 0.65 కిలోమీటర్ల బీటీ రహదారి.
ఈ రోడ్లు పూర్తయిన తరువాత స్థానిక గ్రామాల మధ్య రవాణా సౌకర్యాలు మెరుగుపడి, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతా యని అధికారులు తెలిపారు.
కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాక్స్ చైర్మన్లు మరియు గ్రామస్తు లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అంతకుముందు అధికారులు, ఇంజనీరింగ్ విభాగం శ్రేణులు ప్రాజెక్ట్ వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ప్రాజెక్ట్‌ను గడువు లోపు పూర్తి చేయాలని ఆమె ఆదేశించారు.

# జగ్గయ్యపేట మున్సిపాలిటీకి "వాట్సాప్ గవర్నెన్స్" కొత్త మైలురాయి

## "ఏ సమస్యకైనా సత్వర పరిష్కారం అందించడమే జగ్గయ్యపేట మున్సిపాలిటీ లక్ష్యం" - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం అందించేం దుకు రూపొందించిన "%వీబఅఒఎఅఖుశ్రీ +తీఅవఖుఅఎవ చీశ%: 9511141115" అనే వాట్సాప్ గవర్నెన్స్ వ్యవస్థను ఈరోజు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, "మున్సిపాలిటీ ప్రజల ఫిర్యాదులను త్వరగా, సమర్థవంతంగా పరిష్కరించేం దుకు మేము ఆధునిక సాంకేతి కతను వినియోగిస్తున్నాము. ఇప్పుడు పౌరులు వీధి లైట్లు, నీటి సరఫరా, శుభ్రత, చెత్త తొలగింపు, డ్రైనేజ్ వంటి సమస్యలను నేరుగా వాట్సాప్ ద్వారా మాకు తెలియజేయ వచ్చు. ప్రతి ఫిర్యాదును మేము 48 గంటల్లో పరిష్కరించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంటున్నాము."
పౌరులు పంపిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని కూడా వాట్సాప్ ద్వారానే తెలుసుకో వచ్చు. ఈ విధంగాపారదర్శకత, సమర్థత, మరియు జవాబుదారీ తనం పెరుగుతాయని చైర్మన్ వివరించారు. వాట్సాప్



**గవర్నెన్స్ ప్రయోజనాలు:**
ప్రజలకు మున్సిపల్ సేవలు మరింత చేరువవుతాయి
ఫిర్యాదులు వేగంగా పరిష్కార మవుతాయిస్మార్ట్‌ఫోన్ ద్వారా ఎవరైనా సులభంగా ఫిర్యాదుచేయగలరు
కార్యాలయాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సమయాన్ని ఆదా చేయవచ్చుఅధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవచ్చుపరిపాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరుగుతుందిఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ: "జగ్గయ్యపేట మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రజల భాగస్వామ్యం వలనే నిజమైన అభివృద్ధి సాధ్యం. ఈ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మరింత



సమర్థవంతమైన సేవలందించగలమనే నమ్మకం తో ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చాం. ప్రతి పౌరుడి ఫిర్యాదు మాకు విలువైనదే."
ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ కమిషనర్ తులసి వెంకటకృష్ణారావు, డీఈ శ్రీ శివ కోటేశ్వరరావు, ఏఈ హనుమంతరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఈ "వాట్సాప్ గవర్నెన్స్" ఒక వినూత్న మైలురాయి కావడంలో ఎటువంటి సందేహం లేదు.

# ఊరూవాడా స్వచ్ఛ సేవక్ దళాలతో స్వచ్ఛాంధ్ర పునాది!










**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**రాష్ట్రవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛ సేవకుల బలగాలు విజయవాడ కెనాల్ గెస్ట్‌హౌస్‌లో వాటర్ ట్యాంక్‌లకు శ్రీకారం అవార్డు విజేతలంతా స్వచ్ఛాంధ్ర బ్రాండ్ అంబాసిడర్లు(డ్రోన్, ఏఐ సాంకేతికతతో నగరాల పరిశుభ్రతకు నూతన దిశ జిల్లాలోనే అత్యధిక అవార్డు లతో ఎన్టీఆర్ జిల్లాకు ప్రథమ స్థానం చిన్న పిలుపుతో పెద్ద మార్పుకు నాంది: కలెక్టర్ లక్ష్మీశ(ప్రతి మూడో శనివారం స్వచ్ఛ కార్యక్రమాలతో విశేష ఫలితాలు

# ఆదికవి వాల్మీకి మహర్షి


## నియోజకవర్గ టిడిపి నాయకులు

**అనంతపురం రామ్ నగర్, అక్టోబర్ 07. (రిపబ్లిక్ న్యూస్):**



వాల్మీకులకు మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చింది.. ఆ సామాజిక వర్గానికి న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని అర్బన్ నియోజకవర్గ టిడిపి నాయకులు అన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టిడిపి కార్యాలయంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించినట్లు తెలిపారు. రామాయణం అనే మహాకావ్యాన్ని రచించిన వాల్మీకి మహర్షి.. మానవాళికి ఒక సన్మార్గాన్ని సూచించారన్నారు. ఆదికవిగా ఆయన ఎప్పటికీ పూజ్యనీయులన్నారు. బోయలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది కేవలం తెలుగుదేశం పార్టీనేనన్నారు. ఎమ్మెల్యే, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల్లో కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారన్నారు. ఎస్టీ జాబితా జగన్ చేసిన తప్పిదాల వల్ల ఆలస్యమైందన్నారు. ప్రస్తుతం దీనిపై పార్లమెంటులో తెలుగుదేశం పార్టీకి సంబంధించిన ఎంపీలు గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. త్వరలోనే ఆ కల సాకారమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదినారాయణ, తుల్లాపూర్ స్వప్న, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, లలిత్ కుమార్, కొండవీటి సుధాకర్ నాయుడు, సాకే లక్ష్మీనరసింహ, సుధాకర్ యాదవ్, సరిపూటి రమణ, సంగా తేజస్విని, బల్లా పల్లవి, మణిరవి, నరేంద్ర చౌదరి, నెట్టెం బాలకృష్ణ, నారాయణస్వామి యాదవ్, శ్రీనివాసులు, బోయపాటి బాలప్ప, కదిరప్ప, కంటాదేవి, నాయుడమ్మ, రమాదేవి వాల్మీకి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుడు వాల్మీకి మహర్షి



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 07.(రిపబ్లిక్ న్యూస్):**
రాప్తాడు మండల కేంద్రంలో మహర్షి వాల్మీకి జయంతోత్సవము కార్యక్రమంలో పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శాలను బోధించే మధుర కావ్యం రామాయణం. అటువంటి గొప్ప కావ్యాన్ని రచించిన ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆ రామాయణం స్ఫూర్తితో ప్రతిఒక్కరూ మానవతా విలువలను పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలందరికీ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గం సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి శ్రీ వాల్మీకి మహర్షి జయంతి శు భాకాంక్షలు తెలిపారు.

# కలెక్టరేట్‌లో మహర్షి వాల్మీకి జయంతి ఘనంగా

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**




ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశమందిరంలో మంగళవారం మహర్షి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, ఇతర అధికారులు మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ %-% "వాల్మీకి మహామునిగా, కవిగా, మహర్షి గా తన జీవితాన్ని మహోన్నతం గా మలుచుకున్నారు. సమాజా నికి రామాయణ మహాకావ్యాన్ని అందించిన వాల్మీకి జీవితం స్ఫూర్తిదాయకం. మనిషి సంకల్పిస్తే ఏదైనా సాధించగల మన్న సందేశాన్ని ఆయన జీవితంలోంచి తెలుసుకోవచ్చు," అని పేర్కొన్నారు. అంతేకాక,"భవితరాలకు మహనీయుల స్ఫూర్తి అందించాలనే ఉద్దేశంతో ఈ విధమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం" అని కలెక్టర్ తెలిపారు.

# సీనియర్ న్యాయవాది పై దాడిని ఖండిస్తూ నిరసన తెలిపిన ప్రజా సంఘాలు

**గుత్తి అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్)**



అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో విస్తృత స్థాయిలో నిరసనలు వ్యక్తమయ్యాయి. స్థానిక సర్కిల్ వద్ద ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పలువురు ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు సంఘటితమై ఆందోళన తెలిపారు.రాకేష్ తనకు ఉన్న స్థానం, హోదా మరిచిపోతూ దేశ అత్యున్నత న్యాయస్థానం అధిపతి గవాయిని బూటుతో కొట్టే ప్రయత్నం చేయడం హేయమైన చర్యగా అన్ని వర్గాలవారు పేర్కొన్నారు. ఈ చర్యను సనాతన ధర్మం పేరుతో సామాజిక న్యాయాన్ని కించపరిచే కుట్రగా అభివర్ణించారు."ఇది వ్యక్తిగత దాడి కాదు, ఇది వ్యవస్థపైనే దాడి. ప్రధాన న్యాయమూర్తి అవమానానికి పాల్పడిన రాకేష్ పై వెంటనే కఠిన చర్యలు తీసుకోకపోతే, దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు మొదలవుతాయి," అని ఆందోళనకారులు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బహుజన సమాజ్ వాది పార్టీ, భారతీయ కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ), ఎమ్మార్పీఎస్, కులవివక్ష పోరాట సమితి తదితర సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యంగా జి. రామదాసు, షఫీ, విజయ్, మల్లికార్జున, రాజు రామాంజనేయులు, అడవి రాముడు, రమేష్, వెంకట్ రాముడు వంటి నాయకులు ప్రసంగిస్తూ సంఘ వ్యవస్థ పరిరక్షణకు ప్రజలు గళమెత్తాలని పిలుపునిచ్చారు.ఈ దాడికి సంబంధించిన వివరాలను కేంద్ర ప్రభుత్వం, న్యాయవ్యవస్థ అత్యంత ప్రాధాన్యంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# ఎమ్మిగనూరులో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)**
ఎమ్మిగనూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ ల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వాల్మీకి సోదరులతో కలిసి ర్యాలీగా బయలుదేరి, ఎమ్మిగనూరు పట్టణంలోని ట్యాంక్ బండ్ వద్ద వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక ,పార్టీ సీనియర్ నాయకులు బుట్టా శివ నీలకంఠ గార్ల ఆధ్వర్యంలో ఘనంగా భోజన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి బుట్టా రేణుక స్వయంగా భోజనాలను వడ్డించారు శ్రీమతి బుట్టా రేణుక మాట్లాడుతూ వాల్మీకి మహర్షి రచించిన ఆదికావ్యం రామాయణం సత్యం, ధర్మం,న్యాయం వంటి విలువలను మానవాళికి బోధిస్తుంది.శ్రీరాముడి ఆదర్శ జీవితం,ఆయన కర్తవ్యనిష్ఠ, కుటుంబ బంధాలు,రాజధర్మం వంటి అంశాలను ఆయన తన కవిత్వంలో అద్భుతంగా చిత్రించారు.వాల్మీకి మహర్షి సాహిత్య కీర్తి యుగయుగాలపాటు నిలిచిపోయేంత గొప్పది. ఆయన సృష్టి భారతీయ సంస్కృతి, నీతి, నైతిక విలువలకు మార్గదర్శకంగా నిలిచింది. అందుకే ఆయనను మహర్షి వాల్మీకి జయంతి రోజున ఎంతో గౌరవంగా జ్ఞాపకం చేసుకుంటారు.వాల్మీకిని బోయలు ఆరాధ్య దైవంగా పూజిస్తారని,మన తెలుగు రాష్ట్రాల్లో వాల్మీకులను బోయలు అంటారని,బోయలను ఒక్కో రాష్ట్రంలో ఒక్క విధంగా పిలవడం దురదృష్టమని మన తెలుగు రాష్ట్రాల్లో బోయలను బీసీలుగా, కర్ణాటక రాష్ట్రంలో ఎస్టీలుగా పిలవడం వాళ్లకు చాలా ఇబ్బందికరంగా ఉంటుందని,నేను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్లో బోయలను ఎస్టీలో చేర్చాలని చెప్పడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం దీనిపైన దృష్టి ఉంచి వాళ్ల ప్రధానంగా ఉన్న సమస్య బోయలను ఎస్టీగా గుర్తించాలని అన్నారు ఈ కార్యక్రమంలో కె ఆర్ మురారి రెడ్డి,ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు బీఆర్ బసి రెడ్డి,గోనెగండ్ల మండల అధ్యక్షులు కె.వి.కృష్ణారెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి ముగతి విరుపాక్షి రెడ్డి,రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, పట్టణ,మండల, అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, వాల్మీకి సోదరులు, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు, వార్డు ఇన్చార్జిలు, ఎంపీపీలు, జడ్పిటిసిలు,సర్పంచులు, ఎంపిటిసీలు, మండల నాయకులు,గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గండేపల్లిలో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పాడి గేదె మృతి

**ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**



ఎన్టీఆర్ జిల్లా, కంచికచర్ల మండలం, గండేపల్లి ఎ విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో గ్రామంలో విషాదం చోటుచేసు కుంది. గండేపల్లి గ్రామంలోని పాల వాగు సమీపంలో ఉన్న బెల్లంకొండ కోటేశ్వరరావు పొలానికి సమీపంలో మంద వెంకటరత్నం, అతని సతీమణి మంద అనంతమ్మ గేదలను మేత పెట్టేందుకు తీసుకెళ్లారు.ఈ సమయంలో విద్యుత్ పోలుకు అటాచ్ చేసిన స్టే వైర్‌కు విద్యుత్ ప్రవహించడంతో ఒక్కసారిగా ప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో వారి పాడి గేదె మృతి చెందింది.గ్రామస్తుల కథనం ప్రకారం, మృతి చెందిన గేదె విలువ సుమారు ?1,20,000గా ఉంటుందని అంచనా.గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్లే జరిగిందని ఆరోపించారు. పాడి పశువులు గ్రామీణ జీవనంలో కీలకమైన భాగంగా ఉండటంతో, ఇలాంటి ఘటనలు రైతులకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగిస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని, ఇలాంటి ఘటనలు పునరావృ తం కాకుండా చర్యలు తీసుకో వాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# గృహ నిర్మాణ ప్రగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**చిత్తశుద్ధితో లక్ష్యాలను వందశాతం సాధించాలి**

**లక్ష సాధనలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు**

**జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్**



**శ్రీ సత్యసాయి కలెక్టరేట్, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** గృహ నిర్మాణ ప్రగతిలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు బాధ్యతాయుతంగా చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఇందుకు గృహ నిర్మాణ లక్ష్యాలను వందశాతం సాధించాలని జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించారు.మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గృహ నిర్మాణ సంస్థ అధికారులతో గృహ నిర్మాణ కార్యక్రమాల పురోగతి, లక్ష్యాల సాధనపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణ సంస్థ అధికారులు లక్ష్య సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. జిల్లాలో గృహ నిర్మాణ వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం సాయంత్రం గృహ నిర్మాణ సంస్థపై రెగ్యులర్ సమీక్ష జరుపుతూ పురోగతిని పర్య వేక్షించాల్సిందిగా ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను వెంటనే నివేదించాలన్నారు. కేటాయించిన లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం చూపితే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల వారీగా ఇంటి స్థలం లేనివారు, స్థలం ఉండి ఇల్లు మంజూరు అయిన వారు, ఇల్లు మంజూరు అయినా కట్టని వారి జాబితాలు వెంటనే సిద్ధం చేయాలని సూచించారు.?రామగిరి, కదిరి అర్బన్, గోరంట్ల, ధర్మవరం అర్బన్, పెనుగొండ, సోమందేపల్లి, కనగానపల్లి మండలాల్లో జీరో పురోగతి ఉన్నందున వచ్చే వారంలోగా గణనీయమైన ఫలితాలు చూపాలని, లేనిపక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సంబంధిత గృహ నిర్మాణ అధికారులను హెచ్చరించారు.అదనపు నిధులు పొందిన లబ్ధిదారులు (ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్ టి లకు రూ.75 వేలు) ఇళ్లను తక్షణమే పూర్తి చేయాలని, ఈ మేరకు వేగవంతంగా చర్యలు తీసుకోవాలన్నారు. పూర్తయిన ప్రతి ఇంటికి మరుగుదొడ్ల నిర్మాణం తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారి కే. వెంకటనారాయణ, ధర్మవరం డివిజన్ ఇంజనీరు లక్ష్మీనారాయణమ్మ, పుట్టపర్తి, రాప్తాడు, పెనుగొండ, ధర్మవరం ఉపకార్యనిర్వాహక ఇంజనీర్లు జి. శ్రీనివాస్, బి. శంకర్ లాల్, బి. శివకుమార్, ఎన్. వెంకటేశ్వర్లు, సహాయక ఇంజనీర్లు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతం పై విస్తృత స్థాయి సమావేశం



**ఎమ్మిగనూరు,అక్టోబర్, 7,(రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత కె.ఆర్ మురహరి రెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి బుట్టా రేణుక మరియు పార్టీ సీనియర్ నాయకులు శ్రీ బుట్టా శివ నీలకంఠ ఆయన నివాసానికి విచ్చేసి ఆతిథ్యాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా పరస్పర ఆత్మీయ సంభాషణలతో పాటు ప్రాంతీయ రాజకీయాలు,కార్యక్రమాలు మరియు పార్టీ బలోపేతంపై విస్తృతంగా చర్చలు సాగాయి. సమావేశం ఆత్మీయంగా సాగి, పార్టీ కార్యకలాపాలపై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికపై చర్చించబడింది..కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్ రామకోటేశ్వర్ రెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ డి. నజీర్ అహమ్మద్, జిల్లా అధికార ప్రతినిధి కదిరికోట సునీల్ కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు బి. బజారి రెడ్డి, కోటకొండ నరసింహులు, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డం అంజి, పట్టణ కార్యవర్గ సభ్యులు గురువ మాభాష, 15వ వార్డు ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, యువజన విభాగ అధ్యక్షులు బోయ రాజు , నియోజకవర్గ సోషల్ మీడియా అధ్యక్షులు ఎన్. ఎండీ. షరీఫ్ గారు, జిల్లా సోషల్ మీడియా కార్యదర్శి కదిరికోట రాజ్ కుమార్ , సోషల్ మీడియా సభ్యులు కె. రవి కుమార్ , జశ్వంత్ , నాయకులు ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణి వారోత్సవాలు.. విద్యార్థులకు పోటీలు




**బండి ఆత్మకూరు,అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్)బీ-** వన్యప్రాణి వారోత్సవాలు బండి ఆత్మకూరు మండలంలో రోజు వారిగా కొనసాగుతున్నాయి.ఇందులో భాగంగా అటవీ అధికారులు మంగళ వారం స్థానిక మోడల్ స్కూల్ విద్యార్థులకు అటవీ చట్టాల పై అవగాహన కల్పించారు. తర్వాత స్కూల్ ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ పర్యవేక్షణలో అటవీ సంరక్షణ పై విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వ, చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అటవీ శాఖ తరుపున ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా నారపు రెడ్డి కుంట బీట్ సెక్షన్ ఆఫీసర్ కాశీం నాయక్, జీసి పాలెం సెక్షన్ ఆఫీసర్ ఎం.నాగరాజులు అటవీ చట్టాలు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. అక్రమంగా అడవిలోకి ప్రవేశించిన వారిపట్ల కఠినంగా వ్యవహరించడం జరుగుతుందన్నారు. అడవిలో చెట్లు నరకడం, వన్యప్రాణులను వేటాడడం, అడవికి నిప్పు పెట్టడం వంటి చర్యలకు పాల్పడే అక్రమార్కులపై కేసులు నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. నల్లమల అటవీ ప్రాంతం నాగార్జునసాగర్ టైగర్ గుర్తించడం జరిగిందని దీంతో ఇక్కడ క్రూర మృగాలు సంచరిస్తున్నాయన్నారు. వీటిని దృష్టిలో ఉంచుకొని ఎవరు అడవిలోనికి వెళ్లరాదన్నారు. ఇందుకు సంబంధించి అటవీ సమీప గ్రామాల్లో హెచ్చరికలు చేస్తూ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖకు ప్రజలు సహకారం అందించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ కుంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రాజేష్, ప్రసన్న, ఫక్రుద్దీన్, ఉపాధ్యాయ సిబ్బంది, అటవీ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి- రైతు సంఘం





**బనగానపల్లె, అక్టోబర్ 7 రిపబ్లిక్ (న్యూస్)** ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎపి రైతు సంఘం నంద్యాల జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బ రాయుడు డిమాండ్ చేశారు మంగళవారం మండలంలోని రామకృష్ణాపురం గ్రామంలో మొక్కజొన్న లను రైతు సంఘం నాయకులు పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సుబ్బరాయుడు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకోలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. రైతు కష్టపడి పంటలను పండిస్తున్న అమ్ముకోవడానికి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులు కష్టపడి పండించిన పంటలు చేతికోచ్చే సరికి వాతావరణ సమస్యలు వెంటాండుతున్నాయన్నారు. ప్రభుత్వాలు కష్టపడి పండించిన రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం లేదని బడా కార్పొరేట్ వ్యాపారులకు కోట్లాది రూపాయలు రాయితీలు ఇస్తున్నాయని విమర్శించారు మొక్క జొన్న పంట కోత దశకు చేరుకుందని, వర్షాల వల్ల మొక్క జొన్న పంట అనుకున్నంత దిగుబడి రాక,అరకొర పండిన మొక్క జొన్నలను ఆర బోసుకునే వసతి లేక, ఖరీదైన టాట్ పాలిన్స్ కొన లేక, రోడ్ల వెంట ఆరబోసుకునే దుస్థితి రైతులకు వచ్చిందన్నారు. వర్షం వస్తే మొక్కజొన్నలను కాపాడుకోలేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఉందని అన్నారు. ప్రభుత్వం మొక్కజొన్న క్వింటాలు 2400 వందలు రూపాయలు మద్దతు ధర ప్రకటించిందే తప్ప, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యక పోవడంవల్ల వ్యాపారులు తక్కువ రేటుకు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. వర్షాలతో పంటలను కాపాడుకోలేక రైతులు తక్కువ ధరకే వ్యాపారులకు అమ్ముతున్నారని ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు . రైతులందరూ ఐక్యమై ప్రభుత్వం పై వత్తిడి పెంచి మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేసే విధంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల నాయకులు సంధింటి గోపాల్, సంపంగి వద్దిరాజు, శేఖర్, ఎ.రాజశేఖర్, కేశవరావు నాగేంద్ర, సుబ్బరాయుడు, గోవిందు బి. నాగేంద్ర,విజయుడు రైతులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా భద్రత చర్యలపై సమీక్ష నిర్వహించిన పోలీస్ అధికారులు



**నంద్యాల క్రైమ్, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** ఈనెల 16వ తేదీన భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నంద్యాల జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీశైలం నందు పర్యటించి శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోనున్న సందర్భంగా ఐజిపి ఆర్.కె రవికృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశైలంలోని పరిపాలన విభాగం నందు గల మీటింగ్ హాల్ నందు భద్రత ఏర్పాట్ల గురించి సంబంధిత పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ప్రధానమంత్రి రాక సందర్భంగా హెలిపాడ్స్, రూట్ బందోబస్తు, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ నియంత్రణపై తీసుకోవలసిన చర్యలు, ముఖ్యమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిన పికెట్లు, చెక్ పోస్ట్ లు, ప్రధానమంత్రి పర్యటించే ప్రదేశాలలో భద్రత కట్టుదిట్టంగా నిర్వహించేలా తీసుకోవలసిన చర్యలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్.కె రవికిష్ణతో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, గ్రేహౌండ్స్ డిఐజి బాపూజీ, నంద్యాల ఎస్పీ సునీల్ షెరాన్ ,ప్రకాశం ఎస్పీ హర్షవర్ధన్ రాజు ,డిజిపి ఆఫీస్ అధిరాజ్ సింగ్ సింగ్ రాణా, ఈ జీ అశోక్ కుమార్, సిఐడి ఎస్పి శ్రీధర్ రావు, అదనపు ఎస్పీ యుగంధర బాబు, ఆత్మకూరు డిఎస్పి రాంజీనాయక్, శ్రీశైలం సీఐ ప్రసాదరావు నంద్యాల జిల్లా సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# గంటల వ్యవధిలో మిస్సింగ్ కేసును ఛేదించిన ఆత్మకూరు టౌన్ పోలీసులు






**నంద్యాల క్రైం, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):** ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో రహమత్ నగర్ నందు నిన్నటి దినం రాధా అను ఆమె ఉదయం 10 గంటలకు ఇంటి దగ్గర నుంచి బ్యాంకుకు వెళ్లి తిరిగి 12 గంటలకు ఇంటికి వచ్చేసరికి తన కూతురు కేదారేశ్వరి వయసు 16 సంవత్సరాలు, తన మేనకోడలు మంజుల వయసు 14 సంవత్సరములు, ఇంటి దగ్గర కనిపించడం లేదని ఫోన్ ద్వారా ఫిర్యాదు చేసింది. నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాలతో, ఆత్మకూరు డీఎస్పీ రామంజి నాయక్ సూచనలతో ఆత్మకూరు పోలీసులు వెంటనే ఆత్మకూరు బస్టాండ్ సీసీ కెమెరాలును పరిశీలించి వారి చెప్పిన అనుమానిత వ్యక్తి ఫోన్ లొకేషన్ మేరకు నందికొట్కూరు ఆర్టీసీ బస్టాండ్ లో చెక్ చెయ్యడం జరిగింది. అనంతరం కర్నూలు రైల్వే స్టేషన్ నందు, వారు ట్రైన్ లో డోన్ కి వెళ్లారని అనుమానంతో తర్వాత డోన్ టౌన్ రైల్వే స్టేషన్లో డోన్ సిఐకి తెలియజేసి చెక్ చేయడమైనది. రాధా అనే ఆమె ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు గర్ల మిస్సింగ్ కేసు నమోదు చేయడమైనది. సాంకేతికపరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు రాత్రి 11 గంటలకు హైదరాబాద్ బస్టాండ్ లో ఉన్నారని తెలిసింది. ఆత్మకూరు టౌన్ కి చెందిన కొందరు హైదరాబాదులో పనిచేస్తున్నటువంటి వారితో మాట్లాడి వారిని వెంటనే బస్టాండ్ కి వెళ్ళమని బస్టాండ్ లో చెక్ చేయించగా వారు బస్టాండ్ లో కనిపించడం జరిగింది. వెంటనే ఇన్స్పెక్టర్ డయల్ 100 కి ఫోన్ చేయించి పోలీసు ద్వారా వారిని పట్టుకుని వారిని బస్టాండ్ లో ఉన్నటువంటి అవుట్ పోస్ట్ నందు ఉంచడమైనది. వెంటనే ఆత్మకూరు నుంచి బయలుదేరి హైదరాబాదుకు వెళ్లి మిస్సింగ్ అయిన బాలికలను తీసుకుని హైదరాబాద్ నుంచి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు తీసుకొని వచ్చి వారి యొక్క స్టేట్మెంట్లు రికార్డ్ చేసి వారి తల్లిదండ్రులకు వారి బాలికలను అప్పగించడమైనది. కేసు నమోదు చేసిన 10 గంటల వ్యవధిలో ఇద్దరు బాలికలను హైదరాబాదులో గుర్తించి వారి పిల్లలను వాళ్లకు అప్పచెప్పినందుకు వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. మిస్సింగ్ అయిన బాలికలను కనిపెట్టి వారి తల్లిదండ్రులకు అప్పగించినందుకు ఆత్మకూరు టౌన్ పోలీసు అధికారులను వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ ఆత్మకూరు డిఎస్పి అభినందించడం జరిగింది.

# సోలార్ ప్రాజెక్టు కోసం భూసమస్యలు పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** సోలార్ ప్రాజెక్టు ఏర్పాటు కోసం భూసమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోలార్ ప్రాజెక్టు కోసం భూసేకరణపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంబదూరు మండలంలోని చెన్నంపల్లి గ్రామం వద్ద ఏర్పాటు చేస్తున్న సోలార్ ప్రాజెక్టు కోసం 5,862 ఎకరాల భూమిని గుర్తించగా, ఇందులో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అత్యధిక ప్రాధాన్యత తీసుకుని నెల రోజుల లోపల భూసమస్యల పరిష్కరించాలన్నారు. భూ సమస్యలలో చిన్నచిన్న వాటిని ముందుగా పరిష్కరించాలని సూచించారు. ఆర్డీఓ, సోలార్ ప్రాజెక్టు, నెడ్ క్యాప్, సర్వే శాఖల అధికారులతో టీంను ఏర్పాటు చేసుకొని రెండు రోజుల్లోగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కళ్యాణదుర్గం ఆర్డీఓ వసంతబాబు, కలెక్టరేట్ ఈ సెక్షన్ సూపరింటెండెంట్ రియాజుద్దీన్, సర్వే ఎడి రూప్లనాయక్, ఎపి ఎన్.జి.ఈ.ఎల్ (ఎన్.టి.పి.సి) డెవలప్మెంట్ అధికారి కిషోర్ రెడ్డి, ఎల్డిఎం నరేష్ రెడ్డి, ఎన్.టి.పి.సి అధికారులు శివకుమార్, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మీది నియంత పాలన...!

# ప్రకాష్‌రెడ్డిది ప్రశాంత పాలన..!

**తిన్నింటి వాసాలు లెక్కపెట్టే ముకుందనాయుడు..! -రాష్ట్రంలో వెయ్యి బోర్లు ఉచితంగా వేయించిన మొగోడు ప్రకాష్ రెడ్డి**

**డబుల్ రిజిస్ట్రేషన్లతో కోట్లు కొల్లగొట్టేందుకు పన్నాగం పన్నావు ముకుందనాయుడు**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** పరిటాల కుటుంబం అధికారంలో ఉంటే నియోజకవర్గంలోనియంత పాలన సాగిస్తారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హయాంలో ప్రశాంత పాలన సాగిందని వైఎస్సార్‌సిపి కనగానపల్లి మండల నాయకులు మండిపడ్డారు. మంగళవారం కనగానపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో జెడ్పిటిసి మారుతీప్రసాద్, వైఎస్సార్‌సిపి యువజన విభాగం శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షుడు గంగుల సుధీర్‌రెడ్డి, నాయకులు నాగముని, ప్రభాకర్ మాట్లాడారు. లింగమయ్య హత్య, మురళి హత్యలు సునితమ్మ బంధువులు దగ్గరుండి చేయించిన హత్యలు కాదా?. ఫ్యాను గుర్తుపై గెలిచిన నువ్వు ఆరోజు బిల్లే రాజేంద్రను ఎంపిపి కానివ్వకుండా పరిటాల సునితమ్మతో కలిసి నువ్వు లాక్కున్నది వాస్తవం కాదా? ముకుందనాయుడునీ భార్యను ఎంపిపిని ఎలా చేసుకున్నావో మండలానికి అంతా తెలుసన్నారు.ఆ రోజు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నియోజకవర్గంలో ఎంపిపి, జెడ్పీటిసిలతో పాటు నామినేషన్ పదవులు వెనుకబడిన వర్గాలకు కట్టబెడితే...మీరు ఈరోజు నియోజకవర్గంలో నామినేషన్ పదవులతో పాటు కాంట్రాక్ట్ వర్కులన్నీ మీ సామాజిక వర్గానికి చెందిన వారికి తప్ప ఎవరికీ ఇవ్వలేదు. ఇవన్నీ బిసిలు గమనిస్తున్నారన్నారు. కనీసం వార్డు మెంబరు కూడా కాని బిల్లే ఈశ్వరయ్యను జెడ్పిటిసి సభ్యుడిని చేసి జెడ్పీ ఫ్లోర్ లీడర్‌ను చేసిన ఘనత ప్రకాష్ రెడ్డికి దక్కుతుందన్నారు. అదే ఈశ్వరయ్యకు ఈరోజు మీరు ఎంఎల్‌సి ఇచ్చి మంత్రిని చేయండి బిసిలందరూ సంతోషిస్తారన్నారు. రాష్ట్రంలో వెయ్యి బోర్లు ఉచితంగా వేయించి మొగోడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అని మామిళ్లపల్లి, ముత్తవకుంట్ల బహిరంగసభల్లో మాట్లాడిన ముకుందనాయుడు...ఈరోజు డబుల్ రిజిస్ట్రేషన్లతో కోట్లాది రూపాయలు కొట్టేసేందుకు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వ్యక్తిత్వహరణానికి దిగుతున్నాడు. ఈరోజు పరిటాల సునితమ్మ వైట్‌పేపర్ లాంటిదని అంటున్నావంటే ఆరోజు ఆమె బ్లాక్ పేపర్‌లా ఉండేదా అని ఎద్దేవా చేశారు.పేరూరు డ్యాంకు నీళు రావని మీరు చెబితే...తెచ్చి మూడేళ్లు పారించి నిరూపించిన ఘనత తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిదేనన్నారు. మీరు ఈరోజు ఏమి చేశారంటే ఉన్న గేట్లన్నీ తొలిగించి ఉన్న నీటినంతా బయటకు ఉంటారని ఆవేదన వ్యక్తం చేశారు.తిన్నింటి వాసాలు లెక్కపెట్టొద్దు ముకుందనాయుడు. తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి వద్ద రాజకీయ ఓనమాలు నేర్చుకుని ఆయన గురించి మాట్లాడతావా అని తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.అధికారంలో ఉన్నవారిపై ఆరోపణలు రావడం సహజం. దానిపై నిరూపించమని అడగొచ్చుకాని కాని చెప్పు అనే పదం ఎందుకొస్తుంది. ఆవైపు నుంచి వచ్చింది కాబట్టే ఇక్కడి నుంచి అంతేస్థాయిలో చెప్పు అనే పదం వచ్చింది..

అప్పట్లో స్థాయిని మరచి పరిటాల కుటుంబాన్ని విమర్శించిన నువ్వు ఈరోజు వారి పక్షాన చేరి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని విమర్శిస్తే ఎవరూ నమ్మే పరిస్థితి లేదన్నారు. ఒక కార్యకర్త మాటయినా నమ్ముతారేమో కాని నీలాంటి అవకాశవాది మాటలు ఎవరూ నమ్మరన్నారు. తన సొంత డబ్బులతో రామగిరి, కనగానపల్లి మండలాల్లో పేదలను ఆదుకున్న ప్రకాష్‌రెడ్డిని విమర్శించే స్థాయి నీకు లేదని ముక్తకంఠంతో తెగేసి చెప్పారు. 30 ఏళ్లు అధికారంలో ఉండికూడా ఒక్క బోరు వేయించలేదని ,అదే ప్రకాష్‌రెడ్డి వేలాదిమంది పేద రైతులకు ఉచితంగా బోర్లు వేయించాడు. ఈ ప్రాంతంలో ఫ్యాక్షన్ రూపుమాపేందుకు గట్టిగా అడుగులు వేసిన ఏకైక వ్యక్తి తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అని గుర్తు చేశారు. కొందరి కుట్రల వల్ల డెయిరీ నిర్వహణకు కాస్తా ఇబ్బందులు తలెత్తాయి. రానున్న రోజుల్లో మహిళా డెయిరీని ఖచ్చితంగా నడిపిస్తారని హామీ ఇచ్చారు.

## నంద్యాల జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**వాల్మీకి మహర్షి గారు రచించిన "రామాయణం మహాకావ్యం" సమస్త మానవాళికి ఆదర్శం**

**నంద్యాల జిల్లాప్రజా రిపబ్లిక్**






నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ సునిల్ షెరాన్ %ఖూా% గారి ఆదేశాలమేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ %ఋఽా% శ్రీనివాసరెడ్డి గారు శ్రీ వాల్మీకి మహర్షి గారి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా స్పెషల్ బ్రాంచ్ %ఋఽా% శ్రీనివాసరెడ్డి గారు మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం. ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు. అలాంటి ఓ మహనీయుడు వాల్మీకి మహర్షి అని నేడు ఆయన జయంతిని మనం జరుపుకుంటున్నాము. వాల్మీకి మహర్షి గారు గొప్ప మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి, సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారిలో మనందరం నడవాలని, నేడు ఆయన జయంతి సందర్భంగా మనమందరం వాల్మీకి మహర్షిని స్మరించుకొంటూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో %ఋఽా% గారితో పాటు %=×%లు ,%=ా×% లు, %ఞూా% అదికారులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పై హర్షం వ్యక్తం చేసిన

# జనసేన నాయకుడు దండు మురళి

**1/- రూపాయికే నిర్మాణ అనుమతులు.**

**పేదలకు కూటమి సర్కార్ బహుమతి**



మీడియా ప్రతినిధులతో జనసేన పార్టీ నాయకులు దండు మురళీ కృష్ణ మాట్లాడుతూపుర, నగర పాలక సంస్థలు, నగర పంచాయతీల్లోని పేద,మధ్యతరగతి ప్రజల సొంత ఇంటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం మరో వరం ఇచ్చింది అన్నారు. 50 గజాల లోపు చేపట్టే జి౦1 ఇంటి నిర్మాణ అనుమతులు ఫీజు కేవలం రూపాయి మాత్రమే అని తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో పేద ప్రజలకు ఏటా రూ. 6కోట్ల ఫీజుల భారం తప్పనుంది అని తెలిపారు. దేశ చరిత్రలోనే సొంత ఇంటి నిర్మాణ రంగంలో ఒక్క విప్లవాత్మకమైన నిర్ణయం కూటమి ప్రభుత్వానిదే అన్నారు. రాష్ట్రం లో ఉన్న 123 పట్టణ, స్థానిక సంస్థల్లో ఈ సౌలభ్యం అమలు కానుంది అన్నారు. ఈ కార్యక్రమలో నంద్యాల జనసేన పార్టీ నాయకులు మరాచు గురు బాబు, నాగి వెంకటేశ్వర్లు, శనగల కిషోర్ నాయుడు, దినేష్, అశోక్, శ్రవణ్, అద్వకేట్ లు జీ.వీ.ఎన్.ప్రసాద్, జీ.శ్రీ చైతన్య, కృష్ణ గౌడ్, డాక్టర్ జీ.రమేష్ జనసైనికుల తదితరులు పాల్గొన్నారు

## సామాన్యులకు ఊరట.. సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్

**భోజనం,పరమటూరు గ్రామాల్లో అవగాహన సదస్సులు**



**బండి ఆత్మకూరు, అక్టోబర్ 7, (రిపబ్లిక్ న్యూస్):-** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణలతో సామాన్య ప్రజలకు ఊరట లభించిందని తెలుగుదేశం పార్టీ మండల ఇన్చార్జి ముమ్మడి నాగ కృష్ణారెడ్డి, పరమటూరు సొసైటీ చైర్మన్ కడుదుల సాయిబాబ రెడ్డిలు అన్నారు. కూటమి ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం సూపర్ జివిస్టి సూపర్ సేవింగ్స్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని భోజనం, పరమటూరు గ్రామాల్లో కూటమి నాయకులు ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు నిత్యం అవసరమయ్యే వస్తువుల ధరలు తగ్గి సామాన్య ప్రజలకు ఊరట లభిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో ఒకవైపు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు పరుస్తూ,మరోవైపు అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులతో నవ్యాంధ్ర అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర పెద్దల సహకారంతో శ్రీశైలం నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు. తిరుపతి తరహాలో శ్రీశైలం అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని వివరించారు. అనంతరం సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. రాజశేఖర్ రెడ్డి, ఒడ్డు పరమేశ్వర్ రెడ్డి, పంట రమణారెడ్డి, ఆవుల నాయుడు, బోయ శేఖర్, లక్ష్మణస్వామి, గోపాల్, మౌలాలి, తెలుగు వెంకటేశ్వర్లు, మద్దిలేటి, సురేష్, నందకుమార్ యాదవ్, వడ్డే బాలకృష్ణ ఆయా గ్రామాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.33 కోట్ల అభివృద్ధి పనులకు

# మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన

**దశాబ్దాల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం -నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)** కర్నూలు నగర ప్రగతే తమ పథమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంగళవారం నగరంలోని వివిధ వార్డుల్లో రూ. 4.33 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు మంత్రి, కూడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. విశ్వనాథ్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. 48వ వార్డు అమీర్ హైదర్ ఖాన్ కాలనీలో సీసీ రోడ్లు, 13వ వార్డులో బసవా సర్కిల్ వద్ద సెంట్రల్ మీడియన్ అభివృద్ధి పనులు, 8వ వార్డులో పెద్దపదకాన మైదానం వద్ద మహిళల కమ్యూనిటీ టాయిలెట్, మోతియా హైస్కూల్ వెనకభాగంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అలాగే 17వ వార్డు జోహరాపురంలో సీసీ రోడ్ల నిర్మాణం, 18వ వార్డులో పబ్లిక్ టాయిలెట్ పునర్నిర్మాణం, 24, 25వ వార్డులకు సంబంధించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య సర్కిల్ పునరుద్ధరణతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాలలో డివైడర్లకు పెయింటింగ్ పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలోని ప్రతి వార్డులో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు వేగవంతం చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, దశాబ్దాలుగా ఉన్న ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తున్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ పి. విశ్వనాథ్ నిజాయితీగా, కఠినంగా పనిచేస్తున్నారని, దీన్ని ఓర్వలేక కొందరు పనిగట్టుకుని పత్రికల్లో వార్తలు రాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు పనులు చేస్తే కఠినంగా వ్యవహరిస్తామని, బాగా పనిచేస్తే ప్రోత్సహిస్తామని స్పష్టం చేశారు. నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని, ఎగ్జామినేషన్ గ్రౌండ్‌ను పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. శివారు ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేశామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతున్నామన్నారు. పట్టాల పంపిణీలో అనేక నిబంధనలు సడలించి, వేలాది కుటుంబాలకు ప్రయోజనం కలిగించామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. గత ప్రభుత్వంలో జరిగిన పనులకు కూడా బిల్లులు కూడా చెల్లించామన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మంత్రి టీజీ భరత్, ఎమ్మెల్యేలు గౌరు చరితరెడ్డి, బొగ్గుల దస్తగిరిల సహకారంతో నగరాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏపి హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి విష్ణుమూర్తి, కార్పొరేటర్లు క్లైప పద్మలత రెడ్డి, కురబ పరమేష్, జె.రమణమ్మ, డిఈఈ గంగాధర్, క్రిష్ణలత, ఏఈ రాంమోహన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుత్తి లో ఘనంగా వాల్మీకి జయంతి.

**- పాల్గొన్న యువనేత గుమ్మనూరు ఈశ్వర్.**






**. గుత్తి అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కర్నూల్ రోడ్ లో గల వాల్మీకి విగ్రహం వద్ద వాల్మీకి సోదరుల ఆధ్వర్యంలో రామాయణ రచయిత ఆది కవి వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమం నిర్వహించారు. గుత్తి వాల్మీకి సోదరుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు గుత్తి మరియు పామిడి ఇంచార్జ్ యువనేత గుమ్మనూరు ఈశ్వర్ హాజరయ్యారు. ముందుగా వారికి వాల్మీకి సోదరులు మరియు టీడీపీ నాయకులు, కూటమి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన్ను స్మరించుకున్నారు. అనంతరం గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి ఎన్నో యుగాలు గుర్తుపెట్టుకోవాల్సిన ఒక మహానుభావుడు అని రామాయణాన్ని రచించి రాముడు చరిత్రను యావత్ భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నతుడు వాల్మీకి మహర్షి అని ఆయన కేవలం ఒక కులానికి మాత్రమే దేవుడు కాదని అన్ని కులాలు అన్ని మతాలకు సంబంధించినటువంటి మహోన్నమతమైన వ్యక్తి మన వాల్మీకి మహర్షి అని ఆయన చరిత్ర కొన్ని యుగాలు నిలిచి ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో యువనేత గుమ్మనూరు ఈశ్వర్,మార్కెట్ యార్డ్ చైర్మన్ జక్కల చెరువు ప్రతాప్, ఆసుపత్రి కమిటీ సభ్యులు చికెన్ శీన,పిల్లెలి సుధాకర్,పిల్లెలి కృష్ణయ్య,కొనకొండ్ల సూరి,బండగేరు రవి,రైటర్ రామకృష్ణ సుంకన్న,మోడల్ స్కూల్ చైర్మన్ పవన్ కుమార్ యాదవ్ సుంకన్న,కోనంగి కృష్ణ,బోర్వెల్ నాగరాజు శ్రీపురం సర్పంచ్ రామలింగమయ్య ,జిలాన్,కంబగిరి,మహిళ నాయకురాలు సునీత,శ్రీదేవి,గుత్తి పట్టణం మరియు గుత్తి మండల వాల్మీకి సోదరులు మరియు కూటమి నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వాల్మీకి ఆచారాలు సమాజానికి దారిదీపాలు

**మహర్షి వాల్మీకి విగ్రహానికి హరీష్ బాబు నివాళులు**




**శ్రీ సత్యసాయి సాహిత్యం, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న మహర్షి వాల్మీకి విగ్రహానికి ఆయన నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ మహర్షి వాల్మీకి యావత్ సృష్టికే ఆదర్శప్రాయుడని, ఆయన మనకు కుటుంబ విలువలు, మానవతా సూత్రాలు నేర్పిన మహానుభావుడన్నారు. భారతీయ సంస్కృతికి, హిందూ సమాజానికి మూల స్తంభంగా నిలిచిన మహర్షి వాల్మీకి ఆచారాలు, ఆలోచనలు సమాజానికి దారిదీపాలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మహర్షి వాల్మీకి "ఆది కవి"గా విశ్వప్రసిద్ధి చెందారని, ఆయన రచించిన రామాయణం మానవజీవితానికి ధర్మబోధనలను అందించే ఆదికావ్యమని తెలిపారు. రత్నాకరుడు నుండి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం మనకు పశ్చాత్తాపం, తపస్సు, సత్యనిష్ఠ ద్వారా వ్యక్తిలో మహత్తర మార్పు సాధ్యమని నిరూపించిందన్నారు. ప్రతి మనిషిలోని మంచితనాన్ని వెలికితీయగల శక్తి వాల్మీకి బోధనల్లో నిక్షిప్తమై ఉందని, ఆయన ఆలోచనలు నేటి తరానికి స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలని అభిప్రాయపడ్డారు. రాయలసీమ ప్రాంతంలో వాల్మీకి వారసులు (వాల్మీకి / బోయ కమ్యూనిటీ) దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి సత్య కుమార్ యాదవ్ దృష్టికి తీసుకువెళ్లి ఈ సమాజానికి న్యాయం జరిగేలా, వాల్మీకి బోయ సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య, ఉపాధి, సామాజిక సమానత్వం ముఖ్యమని, ఈ దిశగా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. మహర్షి వాల్మీకి బోధించిన ధర్మం, సత్యం, సేవా భావం మన ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో ఉండాలని హరీష్ బాబు పిలుపునిచ్చారు. ఆయన ఆలోచనలు శాశ్వతమైనవని, భారతీయ సంస్కృతిలో వాల్మీకి స్థానం అపూర్వమని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి చూపిన మార్గం మన దేశానికి ఆధ్యాత్మికంగా, సాంస్కృతికంగా బలాన్ని ఇస్తుందన్నారు. వాల్మీకి సమాజ అభివృద్ధి కోసం ఇండియా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని హరీష్ బాబు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు చంద్ర, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, చింతలపల్లి కొండయ్య, లక్ష్మీనారాయణ, జింకల రాజన్న, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గుడిమెట్లలో SK నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)** నందిగామ నియోజకవర్గానికి చెందిన చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామంలో మంగళవారం నాడు SK నూతన వాటర్ ప్లాంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ మరియు స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్లాంట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కూటమి నేతలు, ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల చైర్మన్లు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "శుద్ధమైన తాగునీరు ప్రజలకు అందించా లనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ వాటర్ ప్లాంట్ గ్రామానికి ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుంది," అని పేర్కొన్నారు. ప్లాంట్ యాజమాన్యానికి ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయా లని ఆమె పిలుపునిచ్చారు.

# సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి

# బి అర్ గవాయి మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం




**నగరి నియోజకవర్గం అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్ ):** భారతదేశపు న్యాయ వ్యవస్థలో అత్యున్నత పదవి అయినటువంటి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి. ఆర్. గావాయ్ పై ఒక లాయరు చెప్పుతో దాడి చేయడానికి ప్రయత్నించడం చాలా దారుణం దీనిపై చిత్తూరు జిల్లా నగరి మండలం రూరల్ పంచాయతీకి చెందిన అడవి కొత్తూరు, తెరని, మున్సిపాలిటీకి చెందిన సత్ర వాడ దళితవాడ యువకులు గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు"యువకులు స్పందిస్తూ "అట్టడుగు వర్గాల ప్రజలు ఎంతటి ఉన్నత స్థానానికి ఎదిగినా కూడా కుల వివక్ష వెంటాడుతూనే ఉంటుంది అని అనడానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ఒక ఉదాహరణ అంటూ, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పై దాడి ఆయన మీద జరిగిన దాడి మాత్రమే కాదు, ఇది భారత రాజ్యాంగం మీద మన పార్లమెంట్ మీద అత్యున్నత న్యాయస్థానం మీద జరిగినది,మన ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే వీరి యొక్క ప్రధాన లక్ష్యం, లాయర్ మీద వెంటనే దేశ ద్రోహ కేసు, బహిరంగంగా ఉరిశిక్ష విధించాలి, అప్పుడే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునావృతం కాకుండా ఉంటాయి. లేనిపక్షంలో భారీ ఎత్తున పోరాటం చేయడం జరుగుతుంది. ఎందుకంటే ఒక సుప్రీంకోర్టు న్యాయ మూర్తికే ఈ పరిస్థితి అంటే సాధారణ పౌరుల పరిస్థితి ఏంటి? దీనిపై ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలిఈ కార్యక్రమానికి ప్రజా నాయకులు ఉమాపతి, శివ, సొరకాలు , మురళి , చిదంబరం, బాల , నరేష్, స్టాలిన్, పరుశురామన్, తమిళ్ ,చిన్న ,భాష, మరియు న్యాయ విద్యార్థులు సతీష్ ,సందీప్ ,తంగరాజు, నందా ,మహేష్. అడవి కొత్తూరు , తెరని, సత్రవాడ ,యువకులు ప్రజల భారీ ఎత్తున పాల్గొన్నారు!

# మెడికల్ కళాశాలపై వైసీపీ డైవర్స్ రాజకీయాలు.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బ్యూరో, సెప్టెంబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఇంట్లో మంగళవారం సాయంత్రం 17 మెడికల్ కళాశాలలపై వైసీపీ తప్పుడు ప్రచారం ను తిప్పి కొడుతూ ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి గత వైసీపీ జగన్ అసమర్ధత పాలనను తూర్పారబాట్టారు. డైవర్స్ పాలటెక్స్ రాజకీయాలు పక్కన పెట్టి ప్రధాన మంత్రి రాష్ట్ర పర్యటన విజయవంతం చేసి రాష్ట్రానికి నిధులు తెచ్చుకొని అభివృద్ధి చేసుకుందాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వైసీపీ నాయకులకు హితవు పలికారు.

# భవిష్యత్ తరాలకు శ్రీరామచరితను అందించిన మహర్షివాల్మీకి.

**వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో వినిపిస్థా.**

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**
భవిష్యత్ తరాలకు ఆదర్శ మూర్తి శ్రీరామచరిత్రను అందించిన ఆది కవి వాల్మీకి మహర్షి అని, వాల్మీకుల హక్కుల కోసం పార్లమెంట్ లో ప్రస్థావించి వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చేలా కృషి చేస్తానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం శ్రీశైల మండలం సున్నిపెంట గ్రామం పోలేరమ్మ గుడి సమీపంలో మండల వాల్మీకి సంఘం సెక్రటరీ నల్లబోతుల మల్లికార్జున ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆదికవి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు.అనంతరం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి చరిత్ర నేటితరం వారు తెలుసు కోవాల్సిన అవసరం ఉందని, ఆదర్శ మూర్తి శ్రీ రాముడు చరిత్రను భవిష్యత్తుతరాలకు అందించిన మహానుభావులు వాల్మీకి మహర్షి అన్నారు, వాల్మీకులను ఎస్ టి జాబితాలో చేర్చాలని తాను పార్లమెంట్ వేదిక ద్వారా మీకోసం పనిచేస్తున్నానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. అనంతరం సున్నిపెంట పోలేరమ్మకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేసి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు బోయ పక్కిరప్ప, దాసరి మల్లికార్జున, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలి

**- రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**కృషి, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధనకు క్రమశిక్షణతో కృషి చేస్తే జీవితంలో ఎత్తైన స్థాయికి ఎదగడం సాధ్యమవుతుందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ ఎన్.ఎం.డి. ఫరూక్ అన్నారు. మంగళవారం శ్రీ వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన వాల్మీకి మహర్షి విగ్రహానికి మంత్రి ఫరూక్, వాల్మీకి సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ౹ వాల్మీకి మహర్షి "ఆదికవి"గా మానవజాతికి చిరస్మరణీయమైన రామాయణాన్ని రచించారని గుర్తు చేశారు. ఆయన జీవితం, ధర్మబోధనలలో నిగూఢమైన మానవతా విలువలు నేటికీ సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. వాల్మీకి మహర్షి రచించిన రామాయణం కేవలం ఒక ఇతిహాస కథ మాత్రమే కాకుండా, జీవన విధానానికి మార్గనిర్దేశం చేసే సాహిత్య కావ్యమని అన్నారు. నారద మహర్షి సూచనలతో అడవిలో నివసిస్తూ వాల్మీకి మహర్షి 24 వేల శ్లోకాలతో రామాయణాన్ని రచించారని, ఆయన రచనలో ప్రతిఫలించిన ధర్మం, నైతికత, సత్యం, న్యాయం వంటి విలువలు సమాజ నిర్మాణానికి పునాది వేశాయని వివరించారు. యువత వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని కృషి, పట్టుదలతో తమ లక్ష్యాలను సాధించాలని మంత్రి పిలుపునిచ్చారు.అంతకుముందు వాల్మీకి సంఘాల నాయకులు గోవింద నాయుడు, బోయ రామకృష్ణ, కాశన్న, వెంకటేశ్వర్లు, గుర్రప్ప, లాలు తదితరులు వాల్మీకి మహర్షి సమాజానికి అందించిన సేవలపై ప్రసంగించి ఆయన బోధనలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని కోరారు.

# ఆటో డ్రైవర్ల సేవలో ..

# మైనారిటీలకు రూ.41.37 కోట్లు లబ్ది

**కూటమి ప్రభుత్వంలో 27,580 మందికి లబ్ది -ఇచ్చిన హామీలను నెరవేర్చడమే "కూటమి" లక్ష్యం**

**రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడి.**




**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా మైనారిటీల వర్గాలకు చెందిన డ్రైవర్లకు రూ.41.37 కోట్లు లబ్ధి చేకూరిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మంగళవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సేవలో పథకం అమలు లో 27,580 మంది లబ్ధిదారులకు రూ.15,000 ప్రకారం వారి వారి అకౌంట్లకు ప్రభుత్వం నేరుగా జమ చేయడం జరిగిందని తెలిపారు. వైసిపి ప్రభుత్వ హాయంలో మైనారిటీ వర్గాలకు చెందిన డ్రైవర్లకు ఒక్కొక్కరికి కేవలం రూ.10,000 ప్రకారం 24,393 మందికి రూ.24.39 కోట్లు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిన నేపథ్యంలో ఏర్పడిన ఇబ్బందుల నుండి తప్పించేందుకు అర్హులైన ఆటో, తదితర డ్రైవర్లకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం "ఆటో డ్రైవర్ల సేవలో " పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 3977 మందికి, బీసీ కార్పొరేషన్ ద్వారా (బి.సి %-%ఈ ముస్లింలకు)22,975 మందికి, క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 628 మంది మైనారిటీలకు "ఆటో డ్రైవర్ల సేవలో" పథకంలో భాగంగా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం కంటే 70 శాతం మొత్తం అధికంగా కూటమి ప్రభుత్వం చెల్లించినట్లు తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ప్రజాసంక్షేమ కార్యక్రమాలను,పథకాలను అమలు చేస్తున్నదని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు.

# ప్రధాని మోది పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)**
అక్టోబర్ 16న భారతదేశ ప్రధాన మంత్రి నరేంద్రమోది శ్రీశైలం, కర్నూలుకు రానున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సంధర్బంగా మంగళవారం ఓర్వకల్లు మండలం, నన్నూరు రాగమయూరి లో బహిరంగ సభ, పార్కింగ్ ప్రదేశాలు, రూట్ డైవర్షన్స్, హెలిప్యాడ్ ఏర్పాట్ల ను పరిశీలించారు. బహిరంగసభకు కర్నూలు, నంద్యాల జిల్లాలోని నలుమూలల నుండి వచ్చే రూట్లను స్వయంగా పరిశీలించారు. జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ పలు సూచనలు , సలహాలు చేశారు. ప్రధాని పర్యటనకు సంబంధించి భద్రతాపరమైన అంశాలను, ఇతర ఏర్పాట్ల పై జిల్లా ఎస్పీకూలంకషంగా ఇతర అధికారులతో చర్చించారు. ప్రజలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉన్నందున, తీసుకోవాల్సిన భద్రతా చర్యలు, చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రధానమంత్రి పర్యటన అత్యంత ప్రతిష్టాత్మకమైనదని, ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అధికారులు పూర్తి సమన్వయంతో, సమర్థవంతంగా తమ విధులు నిర్వర్తించాలని స్పష్టం చేశారు. భద్రతా ఏర్పాట్లలో అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జిల్లా ఎస్పీ అధికారులను ఆదేశించారు.

అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా , కర్నూలు ఆర్ డిఓ సందీప్ కుమార్ , డిఎస్పీలు , సిఐలు , ఎస్సైలు, ఇంటెలిజెన్స్, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ

# శ్రీశైల పర్యటనను విజయవంతం చేద్దాం.

**నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం నల్లమల అరణ్యంలోని ప్రముఖ శైవక్షేత్రం, అష్టాదశ శక్తి పీఠం, ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటై భూ కైలాసంగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను తన ఆహ్వానం మేరకు దర్శనం చేసుకునేందుకు ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శ్రీశైలం వస్తున్నారని తన ఆహ్వానం మన్నించి శ్రీశైలం వస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ ప్రధానమంత్రి పర్యటనను విజయవంతం చేద్దామని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.మంగళవారం శ్రీశైల దేవస్థానం ట్రస్ట్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు, శ్రీశైల దేవస్థానం పాలకమండలి సభ్యులు మేడా మురళీధర్, రేఖా గౌడ్ లతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి శ్రీశైల శ్రీ భ్రమరాంబ, మల్లికార్జున స్వామి వార్లను దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో వీరికి స్వాగతం పలుకగా, అర్చకులు, వేదపండితులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, చైర్మన్ రమేష్ నాయుడు, సభ్యులు మేడా మురళి, రేఖలకు స్వామి, అమ్మ వార్ల దర్శనం అనంతరం శేష వస్త్రాలతో సన్మానం చేసి, తీర్థ ప్రసాదం, స్వామి, అమ్మవార్ల చిత్రపటంలు అందించి ఆశీర్వదించారు.శ్రీశైలంలోనే ఉన్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, నంద్యాల జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్ పి సునీల్ షేరాన్, శ్రీశైలదేవస్థానం ఈ ఓ శ్రీనివాసరావు, తదితర జిల్లా ఉన్నతాధికారులతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు సమన్వయముతో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ శ్రీశైలం పర్యటనను విజయవంతం చేద్దాం అని కోరారు. ఇప్పటికే అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డిలు, అన్ని శాఖల ఉన్నతాధికారులతో ప్రధాన మంత్రి శ్రీశైల పర్యటనవిజయవంతంపై సమీక్షా చేశారని, తిరుమల తిరుపతి దేవస్థానంలా శ్రీశైల దేవస్థానంను కూడా అభివృద్ధి చేసేందుకు, భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలనీ, ప్రధానమంత్రి ద్వారా శ్రీశైల దేవస్థానంకు సహాయ సహకారం, నిధులు కోరుదాం అని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.

# కర్నూల్‌లో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతి వేడుకలు..







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 7)**
కర్నూల్‌లో రాష్ట్రస్థాయి వాల్మీకి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి, మంత్రులు సవితమ్మ, టీజీ భరత్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, కూటమి నాయకులు, బీసీ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాల వేసినివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ హాల్లో జరిగిన సభలో ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రసంగిస్తూ మహర్షి వాల్మీకి మన సంస్కృతికి మార్గదర్శకుడు. ఆయన రచించిన రామాయణం ద్వారా ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను ప్రపంచానికి చాటి చెప్పారు. వాల్మీకి సమాజ అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. వాల్మీకి వర్గాల విద్య, ఉపాధి, ఆర్థికాభివృద్ధి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతుంది, అని తెలిపారు. జిల్లా కలెక్టర్ డా. ఎ. సిరి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శం. ఆయన ఆచరణ, తపస్సు మనలో ఉన్న మంచితనాన్ని వెలికి తీయడానికి ప్రేరణగా ఉంటుంది,అని అన్నారు.మంత్రులు సవితమ్మ, టీజీ భరత్ లు మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోధనలు ప్రతి తరానికి స్ఫూర్తిగా నిలుస్తాయని, ఆయన చూపిన మార్గంలో నడుస్తే సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘ నాయకులు, బీసీ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు, సాంస్కృతిక బృందాలు పాల్గొని వాల్మీకి మహర్షి బోధనలను స్మరించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, జయంతి ప్రత్యేక ప్రదర్శనలు కార్యక్రమానికి విశేష ఆకర్షణగా నిలిచాయి.

# నంద్యాల నవ నిర్మాణ సమితికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర అవార్డు



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 7,(రిపబ్లిక్ న్యూస్):**
నంద్యాల స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డుకు ఎంపికై కలెక్టర్ రాజకుమారి చేతులమీదుగా అవార్డు అందుకున్న స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ చిత్తులూరు మధుసూదన్ గారిని టిడిపి కార్యాలయం నందు అభినందించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్.ఈ సందర్భంగా స్వర్గధామం అధ్యక్షులు డాక్టర్ చిత్తులూరు మధుసూదన్ మాట్లాడుతూ నంద్యాల నవనిర్మాణ సమితికి ఈ సంవత్సరం ప్రభుత్వం చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ అవార్డుకు ఎన్నిక చేయడం జరిగిందని. 7 ఎకరాల స్థలంలో మున్సిపాలిటీ హిందూ శ్మశాన వాటిక "స్వర్గధామాన్ని" ఒక పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన, గౌరవప్రదమైన శ్మశాన వాటికను ఏర్పాటు చేసి అంత్యక్రియలకు కావలసిన అన్ని వసతులు సేవలను క్రమబద్ధీకరించి సేవచేసినందుకు ఈ స్వచ్ఛ ఆంధ్ర అవార్డును ఇవ్వడం జరిగిందన్నారు . అందులో పనిచేస్తున్న స్వర్గధామం సేవలకు, అలాగే స్వర్గధామం మెంబర్స్ అందరికీ గర్వకారణం. ఈ స్వర్గధామాన్ని ఇంకాస్త మెరుగైన భవిష్యత్ ప్రణాళికతో నంద్యాల చుట్టుపక్కన గ్రామాల ప్రజలకు సేవలు అందిస్తామని తెలియజేయడమైనది.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com


# స్ట్రాంగ్ రూము, ఓట్ల లెక్కింపుకు కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన

## జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్)** ఎంపిటిసి, జడ్పిటిసి , సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో గురుకుల పాఠశాల /జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూములు, ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు భద్రత, సీసీ కెమెరా, పోలీస్ బందోబస్తు ,ఎలక్ట్రానిక్ పరికరాల వినియోగంపై ఆయన ఆరా తీశారు. ఎన్నికల సమయంలో ఎటువంటి లోపాలకు అవకాశం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిస్తూ, లెక్కింపు రూముల్లో విద్యుత్, లైటింగ్, భద్రత వంటి అన్ని సౌకర్యాలు సక్రమంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల అధికారుల అన్ని పోలింగ్ కేంద్రాలను పరిశీలించి సౌకర్యాలు కల్పనపై ధ్రువీకరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట జెడ్పీ సీఈవో ఎల్లయ్య,మెదక్ ఆర్డీవో రమాదేవి, ఎమ్మార్వో లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు

# శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి వైభవంగా “గరుడసేవ”




**కోరుట్ల టౌన్, అక్టోబర్ 07 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయములో పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఆలయ అర్చకులు బీర్నంది నరసింహ చారి నేతృత్వంలో “గరుడసేవ” కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. బోయలు పల్లకీ మోయగా, మహిళలు మంగళ హారతులతో స్వామి వారికి స్వాగతం పలికారు. ఇట్టి గరుడ సేవకు పట్టణానికి చెందిన పాలెపు రాజేశ్వర శర్మ- నర్మద దంపతులు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ యతిరాజం నర్సయ్య, ధర్మకర్తలు కటుకం దివాకర్, గోడికె రాములు, నేతి శ్రీనివాస్,, కోట గంగాధర్, చిలువేరి విజయ్, శ్రీమతి చిట్యాల పద్మ, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ పెడివెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

# న్యాయవ్యవస్థని కించపరిస్తే సహించేది లేదు

## -కంతి మోహన్ రెడ్డి.



**మెట్టుపల్లి, ప్రతినిధి,అక్టోబర్ 7, రిపబ్లిక్ న్యూస్:-** రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు అయిన న్యాయవ్యవస్థని కించపరిస్తే సహించేది లేదని మెట్ పల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడికి నిరసనగా మంగళవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల్ని బహిష్కరించారు. అనంతరం న్యాయవాదులు కోర్టు గేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, దేశ పౌరులు అందరూ న్యాయవ్యవస్థని గౌరవించాలని అన్నారు. వ్యవస్థని ఎవరు కించపరిచినా, కించపరిచేలా ప్రవర్తించినా వారిపై చట్టపరమైన చర్యలు తప్పవు అన్నారు. దేశానికి దశ, దిశ అయినా రాజ్యాంగాన్ని మరియు న్యాయవ్యవస్థని ప్రతి ఒక్కరం గౌరవించుకుంటూ ముందుకు పోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు తోగిటి రాజ శేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ అబ్దుల్ హాఫీజ్ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ నాయకుడు కొమిరెడ్డి విజయ్ ఆజాద్



**మెట్టుపల్లి ప్రతినిధి,అక్టోబర్ 7, రిపబ్లిక్ న్యూస్ :-**
తెలంగాణలో స్థానిక ఎన్నికల పోరు పై డైలమా నెలకొన్న ప్రస్తుత తరుణంలో ఈనెల 8న బీసీ కోటాలో 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చే తీర్పుపై సర్వత్ర ఉత్కంఠ నెలకొంది. మరోవైపు రాష్ట్ర ఎన్నికల సంఘం ఇదివరకే తెలంగాణలో స్థానిక ఎన్నికల నగారా మోగించి, ఎంపీటీసీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో నువ్వా నేనా అన్న రీతిలో నెలకొన్న ప్రతిష్టంబన కు రేపు హైకోర్టు తీర్పుతో తెర పడనుంది. దీనిపై తాజాగా టీపీసీసీ సీనియర్ నాయకులు, హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి విజయ్ ఆజాద్ మంగళవారం IA.no.21/2025.in w.p.no.30217/2025 ద్వారా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడాన్ని సమర్థిస్తూ హైకోర్టులో మంగళవారం రిట్ ఫిషన్ దాఖలు చేసి, పైన పేర్కొన్న కేసు ద్వారా ఇంప్లీడ్ కావడం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. పిటిషనర్ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ తరఫున హైకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ గురువారం 8న తెలంగాణ హైకోర్టులో తమ వాదనలు వినిపించనున్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జెసిబి తో మురికి కాలువలు శుభ్రపరుస్తున్న మున్సిపల్ సిబ్బంది




**మెట్టుపల్లి ప్రతినిధి:-**
**అక్టోబర్ 7, రిపబ్లిక్ న్యూస్ :-**
ఈ రోజు మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ భారీ వర్షం కురుస్తున్నందున పలు వార్డులలో పర్యటించి జెసిబి ద్వారా మురికి కాలువలు క్లీన్ చేయించడం జరుగుతుంది . కమిషనర్ మాట్లాడుతూ వార్డులలో మెయిన్ డ్రైనేజ్ వర్షపు నీరు ఎక్కడ ఆగకుండా జెసిబి ద్వారా తీయించడం జరుగుతుందని మరియు వార్డులలో వర్షానికి విపరీతంగా మురికి కాల్వల వెంబడ గడ్డి పిచ్చి మొక్కలు పెరిగి పోవడం వలన పారిశుద్ధ్య సిబ్బందిచే మురికి కాలువలు తీయించడం జరుగుతుందని తెలిపినారు ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ నరేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణ మంత్రం..?

**నారాయణ రావు మహారాజ్ తో రహస్య మంతనాలు**

**మాజీ ఎమ్మెల్లే నారాయణ రావు ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి భేటీ**

**బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తోను వారం రోజుల క్రితం మంతనాలు**

**వారం రోజుల్లో తాజా...మాజీ ఎమ్మెల్యేలతో భేటీ**

**ఎన్నికల వేల ఆసక్తికర రాజకీయం**



మాజీ ఎమ్మెల్లే రోహిత్ రెడ్డి తో



ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి తో

**బషీరాబాద్ అక్టోబర్ 07 ( ప్రజా రిపబ్లిక్)** బషీరాబాద్ మండలంలో రాజకీయం ఆసక్తికరంగా మారింది. స్థానిక ఎన్నికల వేల రహస్య మంతనాలు ప్రజల్లో ఆసక్తి రెక్కెత్తిస్తున్నాయి. తాండూర్ మాజీ ఎమ్మెల్యే నారాయణరావు మహారాజ్ తో మంగళవారం తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మహారాజుల బంగ్లాలో ఇద్దరు రహస్యంగా మాట్లాడుకోవడం జరిగింది. నారాయణ్ రావు మహారాజ్ ఇటీవల బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తో కూడ వారం రోజుల క్రితం నారాయణ్ రావు తో రహస్య మంతనాలు నిర్వహించారు దింతో నారాయణ రావు మహారాజ్ దగ్గర ఎ మంత్రం ఉందో అని ప్రజలు అశ్చర్య పోతున్నారు. నారాయణరావు తన కుటుంబానికి చెందిన రాకేష్ మహారాజ్ వెంకటేష్ మహారాజ్ లకు బషీరాబాద్ మండల ఎంపీపీ, జడ్పిటిసి సీట్లు కావాలని పట్టుబట్టడంతో తాజా, మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు మహారాజుల నివాసంలో రహస్య మంతనాలు నిర్వహించారు. విచిత్రం ఏమంటే ప్రతిపక్ష పార్టీ, అధికార పార్టీ ఎమ్మెల్యేలు ఇద్దరు కూడ మహారాజుల కుటుంబంతో భేటీ కావడంతో మండల రాజకీయంలో ఏం జరుగుతుందొనని ఆసక్తిగా ప్రజలు ఎదురుచూస్తున్నారు. బషీరాబాద్ మండలం ఎంపీపీ సీటు వెంకటేష్ మహారాజుకు కాంగ్రెస్ పార్టీ నుండి ఖరారు చేసినట్టు తెలిసిన విషయమే. జడ్పిటిసి సీటు కూడా తన కుటుంబానికే కావాలని కోరడంతో మంగళవారం ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి భేటీ అనంతరం జడ్పిటిసి సీటును ఎవరికి కేటాయిస్తారు అని ప్రజలు ఆసక్తి గా చూస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తమ పార్టీలోకి వస్తే సర్పంచ్,ఎంపీపీ, జడ్పిటిసి సీట్లను మహారాజుల కుటుంబానికి కేటాయిస్తానని భేటీ లో ఇటీవల తెలిపారు. దింతో బషీరాబాద్ మండల జడ్పి బరిలో ఎవరు ఉంటారు ఎవరు ఏ పార్టీ తరుపున పోటీ లో ఉంటారు అనేది వేచి చూడాలి.

# న్యాయమూర్తి పై జరిగిన దాడిని ఖండించిన సెక్యులర్ వాదులు

## పట్టణంలో కొవ్వొత్తులతో నిరసన



**తాండూరు అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**
సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయి పైన జరిగిన దాడికి నిరసనగా తాండూరు పట్టణం లో అంబేద్కర్ విగ్రహం దగ్గర తాండూరు సెక్యులర్ వాదుల సమక్షంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవొత్తుల ప్రదర్శన చేసి మానవతావాదులు, సెక్యులర్ వాదులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ
సనాతన ధర్మం వెయ్యి తలల విషపు నాగులాంటిదని ఇది ఫాసిస్టు లక్షణాలను కలిగి ఉండి సమాజంలోని అన్ని ప్రజాస్వామ్యపు అంగాలను కబళిస్తుందని పేర్కొన్నారు .కజురహొా టెంపుల్ తీర్పు 20 రోజులగా జరుగుతున్న ప్లాన్ లో భాగంగా జరిగినా దాడిని మనం అర్థం చేసుకోవాలని అన్నారు. న్యాయస్థానాలు వెలువరించిన తీర్పులను విమర్శించే హక్కు సమీక్ష చేసుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని కానీ, దాడి చేసే పిచ్చి ఆలోచన టెర్రరిస్టులకే ఉంటుందని మండిపడ్డారు. ఈ భారతదేశంలో ఉన్నటువంటి హిందువులు మతోన్మాదులు కారని సనాతన వాదులు అంతకంటే కాదు అని వారు ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఈ భారత రాజ్యాంగం పట్ల విశ్వాసం కలిగి ఉన్నవాళ్లు కానీ సనాతన వాదులుగా చెప్పుకుంటున్న కొందరు దేశద్రోహులు పాకిస్తాన్ టెర్రరిస్టుల కంటే దుర్మార్గమైన వారు అని అన్నారు. భారతదేశంలోని ప్రజాస్వామిక వాదులు ఇలాంటి చర్యలను సమర్థించాలని ఈ సంఘటనపై దేశవ్యాప్తంగా ఏకమై నిరసన గళాన్ని వినిపించడమే ఉదాహరణ అన్నారు.న్యాయవ్యవస్థను కబలిస్తుంది న్యాయ వ్యవస్థను కాపాడుకోకపోతే రేపు మన దగ్గరికి వచ్చి మనల్ని కబలిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ నాయకులు సాంబూరు సోమశేఖర్, కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రయ్య ,తాండూరు ప్రముఖ న్యాయవాది కె గోపాల్ , సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్ ,టీఎస్ ఎంహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్ ,అంజాద్ అలీ పాషా,యాసర్, న్యాయవాదులు అరుణ్ నాయక్ ఫయాజ్ అరుణ్ రాజ్,
నాయకులు శ్రీకాంత్, నవీన్ ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు

# జోడేఘాట్‌లో ఘనంగా కుమ్రం భీం వర్ధంతి

## నివాళులర్పించిన మంత్రులు జూపల్లి, అడ్లూరి. లక్ష్మణ్, రాజ్ గొండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు సోయం.బాపూరావు





**కెరమెరి 07 అక్టోబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్) :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం జోడేఘాట్లో మంగళవారం కొమరం భీం వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి.కృష్ణారావు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి.లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.కొమరం.భీం సమాధిని సందర్శించి పుష్పాంజలి ఘటించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భీమ్ మ్యూజియంను సందర్శించిన మంత్రులు గిరిజన సంస్కృతి, ఆచారాలు, సాంప్రదాయ వస్తువుల ప్రాధాన్యాన్ని ఉమ్మడి జిల్లా నాయకులు వివరించారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఆదివాసీల ఆశాజ్యోతి కుమ్రం. భీం పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్ర సాధన సాధ్యమైందని, ప్రజల కోసం, తాను నమ్మిన సిద్ధాంతాల కోసం,బానిసత్వపు సంకెళ్లు తెంచడానికి తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని,స్వయంపాలన ఉద్యమానికి పితామహుడిగా నిలిచిన కుమ్రం భీం చరిత్ర భావితరాలకు ఆదర్శనీయమని ఆయన సేవలను కొనియాడారు. సోయం.బాపురావు మాట్లాడుతూ కొమరం. భీమ్ చెప్పిన ‘జల, జంగల్, జమీన్’ నినాదం నేటికీ ప్రతి ఆదివాసి హృదయంలో జీవిస్తోంది.భీం గారి ధైర్యం, నిబద్ధత, త్యాగం..నేటి యువతకు మార్గదర్శకం.కాంగ్రెస్ పార్టీ ఆదివాసుల హక్కులను కాపాడటానికి కట్టుబడి ఉందని అన్నారు. భీం ఆశయాల సాధన దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు.భీం త్యాగం మనలో ధైర్యం నింపాలి. ఆయన కలలుగన్న సమాజం నిర్మించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెడ్మ.బొజ్జు,ఎమ్మెల్సీ దండే. విఠల్, డిసిసి అధ్యక్షుడు కొక్కిరాల. విశ్వప్రసాద్ రావు, మాజీ ఎంపీ సోయాం. బాపూరావు, ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యాం నాయక్,కుమ్రం.భీం మనుమడు సోనేరావు, బగునూరే. మాధవ్ పటేల్,గాజుల.పోతన్న,బత్తుల. రమేష్, వికాస్ రాజ్, కిషన్ పటేల్, కిషన్ ఆదివాసీ సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబుల్లో కలవరం

**- క్లాసిక్ బ్లూ, మంజీరా బ్లూ, ఓఏబీ బ్రాండ్లు కల్తీ జరిగినట్లు గుర్తింపు - కుటీర పరిశ్రమలా మద్యం తయారీ గోడౌన్**

**- ఇక్కడి నుంచే పలు ప్రాంతాలకు కల్తీ మద్యం సరఫరా? - ఎక్సైజ్ దాడులతో ఉలిక్కిపడ్డ ఇబ్రహీంపట్నం**



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 7 ( రిపబ్లిక్ న్యూస్):** స్థానిక రింగ్ సెంటర్ సమీపంలో ఎక్సైజ్ పోలీసులు భారీ ఎత్తున కల్తీ మద్యం స్పిరిట్ ను స్వాధీనం చేసుకోవడంతో మందుబాబులు కలవరానికి గురవుతున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం కేసులో ప్రధాన నిందితుడైన అద్దేపల్లి జనార్ధన్ ఇబ్రహీంపట్నంలో ఓ కుటీర పరిశ్రమగా కల్తీ మద్యం తయారీ గోడౌన్ నిర్వహిస్తున్నాడు. ఇతని అనుచరుడు కట్టా రాజు ఇచ్చిన సమాచారం మేరకు ఎక్సైజ్ పోలీసులు సోమవారం విస్తృత సోదాలు నిర్వహించి మద్యం తయారీ మిషనరీలు, మూడు వేల లీటర్ల స్పిరిట్, మద్యం నింపిన 100 సీసాలు, వేలాది ఖాళీ సీసాలు, క్యాన్లు స్వాధీనం చేసుకున్న విషయం తెలిసిందే! ఇందులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. నిత్యం జనసంచారం ఎక్కువగా ఉండే ఓ కాంప్లెక్స్ లో గోడౌన్ ఏర్పాటు చేసి కొంతకాలం నుంచి గుట్టుగా పని చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే కల్తీ మద్యం తయారీ అనే విషయాన్ని గుర్తించలేకపోయామంటున్నారు. కాగా ఇక్కడి నుంచి పలు ప్రాంతాలకు కల్తీ మద్యం సరఫరా చేస్తునట్లు తెలుస్తోంది. మంగళవారం వివిధ ప్రాంతాల్లో బార్ లు, వైన్స్ షాపుల్లో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు కుటీర పరిశ్రమ నిర్వహిస్తున్న ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతాల్లోని బార్ లు, వైన్స్ షాపుల్లో తనిఖీలు నిర్వహించ లేదు. ఇక్కడ నుంచి ఏయే ప్రాంతాలకు కల్తీ మద్యం సరఫరా చేశారు? ఇంకెక్కడైనా మద్యం గోడౌన్ లు ఉన్నాయా? అనే విషయంపై ఎక్సైజ్ పోలీసులు విచారిస్తున్నారు. సోమవారం జనార్ధన్ సోదరుడు జగన్మోహన రావు, అనుచరుడు రాజును అరెస్టు చేసిన ఎక్సైజ్ పోలీసులు మంగళవారం ఇబ్రహీంపట్నానికి చెందిన మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. కల్తీ మద్యం తయారీలో ఇంకెవరెవరు ఉన్నారనే విషయంపై విచారిస్తున్నారు. అయితే క్లాసిక్ బ్లూ, మంజీరా బ్లూ, ఓఏబీ బ్రాండ్లను కల్తీ చేసినట్లుగా ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈ బ్రాండ్లు తాగుతున్న మందుబాబుల్లో కలవరం మొదలైంది.







# దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి(సీజేఐ)పై దాడిని ఖండిస్తూ.....

**మల్లాపూర్ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**

విచారణ సమయంలో జరిగిన దాడి ఘటనపై మల్లాపూర్ మండల అంబేద్కర్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున మాట్లాడుతూ దేశంలోని అణగారిన వర్గాలు, బలహీన వర్గాలు న్యాయం కోసం ఎదురుచూసే చివరి ఆశ్రయం సుప్రీంకోర్టే అని అన్నారు. అలాంటి పవిత్రమైన న్యాయస్థానంలోనే ప్రధాన న్యాయమూర్తిపై దాడి జరగడం చాలా బాధాకరమని, ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, భారత చట్టవ్యవస్థలపై, రాజ్యాంగం పై జరిగిన దాడి అని అన్నారు. ఏ వ్యక్తికైనా, ఏ మతానికైనా అభిప్రాయాలు ఉండవచ్చు. కానీ అవి చట్టపరమైన పద్ధతుల్లో వ్యక్తం చేయాలి కానీ భావోద్వేగానికి లోనై సుప్రీంకోర్టు వంటి న్యాయసంస్థపై దాడి చేయడం, సనాతన ధర్మాన్ని కాపాడే



పేరు చెప్పుకుంటూ చట్టాన్ని అవమానపరచడం చాలా సిగ్గుచేటు చర్యని, ఆగ్రహం వ్యక్తంచేశారు.

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి గవాయి ప్రశాంతతను ఆయన ప్రశంసిస్తూ, ఘటన జరిగిన వెంటనే గవాయి ఏ ఆవేశానికి లోనవ్వకుండా, విచారణ కొనసాగించడం ఆయన నిబద్ధతకు, న్యాయమూర్తి ధర్మానికి నిదర్శనమని తెలిపారు. ఇలాంటి మహనీయులే భారత న్యాయవ్యవస్థను నిలబెడుతున్నారని గుర్తు చేశారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం దాడికి పాల్పడిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా న్యాయమూర్తుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని న్యాయ వ్యవస్థను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. న్యాయం ఉన్న దేశంలోనే ప్రజాస్వామ్యం బలంగా నిలుస్తుంది. న్యాయమూర్తుల పట్ల గౌరవం చూపడం అంటే దేశ రాజ్యాంగం పట్ల గౌరవం చూపినట్లని, అందరూ చట్టపరమైన మార్గంలోనే తమ అభిప్రాయాలను వ్యక్తం చేయాలి అని కోరారు..

అంబేద్కర్ యూత్ ప్రెసిడెంట్ పులేరి రాము, అకుతోట నర్సయ్య, బండారి రమేష్, మాట్ల బుచయ్య, దళిత రాజు, రంజిత్, ప్రభాకర్, నరేష్ పాల్గొని నిరసన తెలిపారు.

## ఘనంగా కొమురం బీం జయంతి వేడుకలు



**మల్లాపూర్ అక్టోబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** ఈరోజు ఆదివాసీ పోరాట యోధుడు కొమురం బీమ్ 85వ వర్ధంతి జరుపుకొని నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసుల హక్కుల గురించి పోరాడాలని కొమరం భీమ్ జయంతి వర్ధంతిని ప్రభుత్వం అధికారికంగా జరుపుకోవాలని ఆదివాసి 9 తెగలకు సమన్యాయం జరిగేలా చూడాలని కోరుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఆదివాసి జిల్లా అధ్యక్షులు మొట్ట సంజీవ్ కుల పెద్ద మనుషులు బిచ్చల అనిల్ కుల సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## కుమ్మరిపల్లి గ్రామ గౌడ సంఘం చెందిన భూమిని అన్యకాంతం చేయకండి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అభ్యర్థించారు.....

### -కుమ్మరిపెల్లి గౌడ సంఘ సభ్యులు

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)**



జిగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కిష్టంపేట జోగినిపల్లి తిరుపతి గౌడ్ఆధ్వర్యంలోఎమ్మెల్యే సంజయ్ కుమార్ను కలిసి వినతి పత్రం ఇచ్చారు మా కుమ్మరపల్లి గౌడ సంఘకు సంబంధించినా భూమిని ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అ వినీతిపత్రంలో కోరారు వెంటనే ఎమ్మెల్యేసంజయ్ కుమార్ రాయికల్ తాసిల్దార్ నాగార్జున కు ఫోన్చేసి అట్టిభూమిని ఎవరు ఆక్రమించకుండా చూడాలని సెల్ఫోన్లో ఆదేశించారు ఈ కార్యక్రమంలో కుమ్మరిపెల్లి గౌడ్ సంఘ సభ్యులు అలాగే రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిన్ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు

## కుమ్మరిపల్లి గ్రామ గౌడ సంఘం చెందిన భూమిని అన్యకాంతం చేయకండి

### ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను అభ్యర్థించారు.....

### -కుమ్మరిపెల్లి గౌడ సంఘ సభ్యులు



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)** జిగిత్యాల జిల్లా రాయికల్ మండలం కుమ్మరి పెల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు ఈరోజు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో కిష్టంపేట జోగినిపల్లి తిరుపతి గౌడ్ఆధ్వర్యంలోఎమ్మెల్యే సంజయ్ కుమార్ను కలిసి వినతి పత్రం ఇచ్చారు మా కుమ్మరపల్లి గౌడ సంఘకు సంబంధించినా భూమిని ప్రయివేట్ వ్యక్తులు ఆక్రమించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని అ వినీతిపత్రంలో కోరారు వెంటనే ఎమ్మెల్యేసంజయ్ కుమార్ రాయికల్ తాసిల్దార్ నాగార్జున కు ఫోన్చేసి అట్టిభూమిని ఎవరు ఆక్రమించకుండా చూడాలని సెల్ఫోన్లో ఆదేశించారు ఈ కార్యక్రమంలో కుమ్మరిపెల్లి గౌడ్ సంఘ సభ్యులు అలాగే రాయికల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ జోగిన్ తిరుపతి గౌడ్ పాల్గొన్నారు

## కాలనీ సమస్యల పై సెక్రెటరీ కి పిర్యాదు



**బషీరాబాద్ అక్టోబర్ 07 (ప్రజా రిపబ్లిక్ )**

బషీరాబాద్ మండల కేంద్రంలో ని ఇంద్రానగర్ కాలనీ సస్యల గురించి కాలనీ కి చెందిన యువకుడు రానోజీ బషీరాబాద్ పంచాయతీ సెక్రెటరీ జయకర్ కు పిర్యాదు చేశాడు కాలనీ సమస్యలు పరిష్కరించాలని అధికారిని కోరారు. ఈ కార్యక్రమం లో బందెమ్మ కాలనీ వాసులు తదితరులు ఉన్నారు

## రాయికల్ సామళ్ళప్రసాద్ను సత్కరించినా రాయికల్ఆటోయూనియన్ మండల శాఖ



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ మండల ఆటో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు సామళ్ళప్రసాద్ ను సాలువతో సత్కారించి పూలమాల వేసారు నూతనముగా జగిత్యాల జిల్లా 18 మండలాల అధ్యక్షుల సమావేశంలో జగిత్యాల జిల్లా వైస్ చైర్మన్ గా సామళ్ళ ప్రసాద్ ఎన్నుకున్నాందుకు మండల కార్యవర్గ సభ్యులు అందరికీ ధన్యవాదములు తెలిపాడు నాకు మరింత బాధ్యత ఇచ్చిన జగిత్యాల జిల్లా చైర్మన్ కార్యవర్గానికి మరి జిల్లా కార్యవర్గ సభ్యులకు పేరుపేరునా అందరికీ ధన్యవాదాలు ఈ కార్యక్రమానికి సభ్యులు కొక్కు గంగారెడ్డి ఎండి జమీర్ ఎస్ కె ముస్తాక్ ఎండి రఫీ కళ్లేద ఎల్. ఎల్. బి ఎస్. కె మెషిన్ ధర్మరాజు గంగాధర్ ఎండి అప్రోచ్ సలాం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు

## పోషణ మాసం సందర్భంగా అవగాహన..

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 7, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని తాట్లవాయి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ మమత ఆధ్వర్యంలో అనుబంధాహార ప్రదర్శన పోషన్ వాటిక గర్భిణీ స్త్రీల గృహ సందర్శనలు వాటిపైన తల్లులకు ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు.. ఈ సందర్భంగా సి డిపో మమత, సూపర్వైజర్ సువర్ణ ,స్థానికంగా దొరికే చిరుధాన్యాలు, పప్పులు, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు రోజు ఆహారంలో తీసుకోవాలని, అనుబంధాహారం ప్రాముఖ్యత గూర్చి తల్లులకు అవగాహన కలిగించారు..గర్భిణీ స్త్రీల ఇండ్లను గృహ సందర్శనలు చేసి వారు తీసుకునే జాగ్రత్తలు ఆహారము ఆరోగ్యము బరువు రక్తహీనత రోజు ఆహారంలో తీసుకునే ఆహార పదార్థాల పైన కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో తక్కువ ధరలు ఎక్కువ పోషక విలువలు ఉండే ఆరపదార్థాలు రోజు ఆహారం లో తీసుకునవలసినని మరియు రాగులు, సజ్జలు ఆర్కలు అండ్ కొర్ర లు, జొన్నలు ఆహారంలో తీసుకోవాలని తల్లులకు అవగాహన కల్పించారు. అనంతరం హద్విత జన్మదిన కార్యక్రమం నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు సుజాత, చిట్టెమ్మ,విజయ గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు..

## వాల్మీకి జీవితం..అందరికీ ఆదర్శం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**అక్టోబర్ 7( రిపబ్లిక్ న్యూస్) మెదక్ జిల్లా ప్రతినిధి**

వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శప్రాయమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.

జిల్లా కలెక్టరేట్లో బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ,అదనపు కలెక్టర్ నగేష్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణ, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణమని వాల్మీకి మహర్షి చూపిన బాటన ప్రతి ఒక్కరూ నడిచి నీతి నిజాయితీతో జీవించాలన్నారు. మానవతా విలువలను, ఉన్నతమైన అంశాలను రామాయణం అడుగడుగునా మనకు బోధిస్తుందని, అటువంటి గొప్ప కావ్యాన్న రచించిన మహర్షి వాల్మీకి జయంతిని జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## దామర్చేడ్ లో భవాని మాతను దర్శించుకున్న మాజీ ఎంపిపి కరుణ అజయ్ ప్రసాద్



**బషీరాబాద్ అక్టోబర్ 07 (ప్రజా రిపబ్లిక్ )** బషీరాబాద్ మండలం మాజీ ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ అంబ భవాని మతాను దర్శించుకున్నారు. మంగళవారం పున్నమి సందర్భంగా అంబ భవాని మాత పల్లకి సేవా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కి ప్రతేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి శంకర్ భక్తులు పాల్గొన్నారు.

## ఫ్రీ ఎంబిబీఎస్ సీటు సాధించిన విద్యార్థి నీ సన్మానించిన ఎమ్మెల్యే





**యాలాల అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**ప్రభుత్వ గురుకులాల్లో చదివి ఈ మధ్యే జరిగిన నీట్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి కామినేని మెడికల్ కళాశాలలో ఫ్రీ ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థి నీ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అభినందించి సన్మానించారు. మంగళవారం యాలల మండలం బందమీది పల్లి గ్రామానికి చెందిన బషీరాబాద్ సాక్షి విలేకరి నర్సిములు, పద్మ దంపతుల కొడుకు ఆదిత్య వర్ధన్ ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శాలువ పూల మాలతో ఘనంగా సన్మానించారు. పట్టణంలోని వారి నివాసానికి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ సంపత్, దారాసింగ్, మురళి కృష్ణ, మాధవ రెడ్డి, బాల్ రెడ్డి , నర్సిములు, చందర్, ఉదయ్ భాస్కర్ తో కలిసి వెళ్ళి విద్యార్థిని అభినందించి సన్మానించారు. ఎమ్మెల్యే విద్యార్థి ఆదిత్యతో ముచ్చటించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ గురుకులాల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని చెప్పడానికి ఆదిత్య సాధించిన ఎంబీబీఎస్ సీటు నిదర్శనం అని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. అలగే ఆదిత్య తల్లిదండ్రులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం

### మున్సిపల్ మాజీ చైర్పర్సన్ స్వప్న పరిమల్

### ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ చైర్పర్సన్ మాజీ కౌన్సిలర్





**తాండూరు అక్టోబర్ 7 (రిపబ్లిక్ న్యూస్)**మనిషి నుండి మహర్షిగా మారిన వాల్మీకి జీవితం ఆదర్శనియంగ నిలిచిన మహొన్నత మహర్షిని వాల్మీకి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని తాండూరు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ స్వప్న పరిమల్ అన్నారు. మంగళవారం తాండూరులో బోయ వాల్మీకి సంఘం ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని వాల్మీకినగర్లో ప్రతిష్టించిన వాల్మీకి దేవాలయంలో మహర్షికి ప్రత్యేక అలంకరణతో పాటు ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మాజీ కౌన్సిలర్ గడ్డల పరిమళ రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొని దర్శించుకున్నారు ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, మాజీ కౌన్సిలర్ గడ్డల పరిమళ రవీందర్ మాట్లాడుతూ.. తాండూర్లో వాల్మీకి గుడి ఉండడం అదృష్టమని అన్నారు. వాల్మీకి మహర్షి మనిషిగా ఉండి మహర్షిగా మారిన ఆయన జీవితం అందరికీ ఆదర్శమని అన్నారు. స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని అన్నారు ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, వాల్మీకీ సోదరులు కాంగ్రెస్ నాయకులు సత్యమూర్తి తదితరులు ఉన్నారు

## బషీరాబాద్ లో పర్యటించిన ఎమ్మెల్లే మనోహర్ రెడ్డి



**బషీరాబాద్ అక్టోబర్ 07(ప్రజా రిపబ్లిక్)** తాండూర్ శాసన సభ్యులు మనోహర్ రెడ్డి మంగళవారం మాజీ ఎమ్మెల్యే నారాయణ మహారాజ్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ ల ను వారి నివాసం లో కలిసి స్థానిక ఎన్నికల విషయాలను చర్చించుకున్నారు.



## విద్యార్థులజీవితలతో చే లగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం 250 కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలి

### - బిజెపి జగిత్యాల జిల్లా శాఖ

**మెట్టుపల్లి ప్రతినిధి, అక్టోబర్ 7, లిపబ్లిక్ న్యూస్:–** బి ఏ ఎస్ గురుకులాల బాస్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించకపోవడంతో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల జీవితాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగటం ఆ డుతుంది అని బిజెపి జిల్లా జగిత్యాల శాఖ అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు. జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు వడ్డేపల్లి శ్రీనివాస్ తిరుపతిరెడ్డి శ్రీనివాస్ లు విమర్శించారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం కింద రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన బకాయిలు చెల్లించకపోవడంతో జిల్లాలో కొన్ని పాఠశాలలు ఎస్సీ ఎస్టీ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అనుమతి ఇవ్వట్లేదని పాఠశాలల యజమాన్యాలు విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతి ఇవ్వకుండా ఇంటికి పంపించడం దారుణమని పేర్కొన్నారు. మూడు సంవత్సరాలుగా గతంలో ఉన్న ప్రభుత్వం ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 250 కోట్లు బకాయిలు చెల్లించకపోవడం సిగ్గుచేటని అగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ విద్యకు లక్ష్మి కళా ప్రభుత్వ విద్యకు ప్రేత కల అనే రీతిలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగటం అ డుతుందని పేర్కొన్నారు. బాస్ స్కాలర్షిప్లు నిధులు మంజూరు చేయకపోవడంతో జిల్లాలలో కొన్ని పాఠశాలలు విద్యార్థులను అనుమతించకపోవడం పట్ల అగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఇలాంటి చర్యలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

## మహర్షి వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం -పలువురు వక్తల ఉద్ఘాటన







**అనంతపురం సాహిత్యం, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు స్థానిక రుద్రంపేట బైపాస్ వద్ద ఉన్న వాల్మీకిభవనంలోమంగళవారం ఉదయం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు జిల్లా బీసీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. భావితరాలకు మహర్షి వాల్మీకి జీవితం ఆదర్శమని పలువురు వక్తలు ఉద్ఘాటించారు. అనంతపురం జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ,అనంతపురం డివిజనల్ రెవెన్యూ అధికారి కేశవ నాయుడు,మాజీ జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ వీరాంజనేయులు, డిపిఓ ప్రభాకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆదినారాయణ వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు వాల్మీకి జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత వాల్మీకి చిత్రపటానికి ముఖ్య అతిథులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్ డి ఓ కేశవ నాయుడు మాట్లాడుతూ రామాయణాన్ని మహాఅద్భుతకావ్యంగామలిచి జాతికి సన్మార్గాన్ని నిర్దేశించిన మహోన్నత వ్యక్తి మహర్షి వాల్మీకి అని అన్నారు. సమ సమాజ స్థాపనకు, ప్రపంచ మానవాళికి మానవతా విలువలు నేర్పిన మహనీయుడు వాల్మీకి మహర్షి అనితెలిపారు. కుటుంబ వ్యవస్థ లో బంధాల గొప్పతనం గురించి తెలిపిన ఆదికవి మహర్షివాల్మీకిని స్మరించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమానికి ఎంతో ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. అంతకుముందు జడ్పీ చైర్ పర్సన్ బోయగిరిజమ్మ మాట్లాడుతూ వాల్మీకి మహర్షి బోయ కులస్తుడు అని, రామనామ స్మరణతో, తపస్సు చేసి ఆత్మ జ్ఞానిగా వెలుగొందిన మహానుభావుడని తెలిపారు. తపస్సు వలన రుషిగా మారి రామాయణాన్ని సుమారు 23 వేల శ్లోకాలతో రచన చేసి భారత వనిలో ఆదికవిగా నిలిచాడని తెలిపారు. వాల్మీకి మహర్షి జాతికి చేసిన సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ముఖ్యంగా మహర్షి వాల్మీకి తన అంకుఠతదీక్షతో ఏకాగ్రతతో ఓఅపురూప మహనీయుడుగా మారి లోకానికి మార్గదర్శకునిగా ఆదర్శవంతుడిగా రామాయణ రచనచేయడం భారతావనికెంతో గర్వకారణం అని అన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు వాల్మీకి అభ్యున్నతికి కృషి చేయాలని తెలిపారు. ముఖ్యంగా బోయవాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్సీ మంగమ్మ మాట్లాడుతూ పుణ్యభూమి, కర్మభూమి మనభారతదేశమని, రామాయణం మానవ పూజ గ్రంథం అన్నారు. అంతటి గొప్ప గ్రంధాన్ని రచించిన మహర్షి వాల్మీకిని స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి కుష్బూకొఠారి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం వాల్మీకుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. నేడు ప్రభుత్వం అధికారికంగా రాష్ట్రవ్యాప్తంగా అన్నిజిల్లాలలో వివిధకార్యక్రమాలను మహర్షి వాల్మీకి జయంతి సందర్భంగా నిర్వహించడంజరుగుతున్నదని పేర్కొన్నారు. ఆనాడు నాగరికత పూర్తిగా అభివృద్ధి చెందని కాలంలో సమాజ అభివృద్ధిలో మహర్షి వాల్మీకి రచనలు కీలకపాత్ర వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జరిగిన సాంస్కృతి కార్యక్రమాలు, యోగవిన్యాసం ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ఆఫీసర్ సుభాషిని,వీరశైవలింగాయత్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి స్వప్న , వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్లు అంకె ఈశ్వర్, కడియాల కొండన్న, లక్ష్మీనరసింహమూర్తి ,ఆరెకటిక కార్పొరేషన్ డైరెక్టర్ హరికృష్ణ రావు, చేనేత కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల నరసింహులు రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ , ఉద్యోగ సంఘాలు అక్కులప్ప ,రమణ, బిసి సంక్షేమ వసతిగృహాల విద్యార్థినీలు,వివిధ బిసి సంఘాల ప్రతినిధులు భాస్కర్ నాయుడు ఓబులేసప్ప, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ క్రీడలను విజయవంతం చేయాలి

## ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్





**అనంతపురం కలెక్టరేట్, అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** అనంతపురం జిల్లాలో నవంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025ను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు - 2025పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నవంబర్ 7, 8, 9 తేదీల్లో 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు మరియు సాంస్కృతిక ఉత్సవములు నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో జరుగుతుండగా, క్రీడలు సజావుగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని, సమన్వయంతో పని చేయాలన్నారు. ఏర్పాట్లలో ఏదైనా సమస్య ఉంటే డిఆర్ఓతో సమన్వయం చేసుకోవాలన్నారు. క్రీడల్లో పాల్గొనేందుకు వచ్చే ఉద్యోగుల కోసం అన్ని వసతులు కల్పించాలన్నారు. ఉద్యోగులకు అవసరమైన రవాణా సౌకర్యం కల్పించాలని, క్రీడల ప్రారంభ, ముగింపు వేడుకలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఫైర్ మరియు భద్రత ఏర్పాట్లు చేయాలని, తగిన సిబ్బందిని నియమించి ఏరోజుకారోజు చెత్తను తొలగించాలని నగర పాలక సంస్థ కమిషనర్, డిపిఓలకు సూచించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, 108 అంబులెన్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్ఓని ఆదేశించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి రెవెన్యూ క్రీడలను సజావుగా జరిగేలా చూడాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్, అమరావతి అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెవెన్యూ క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమానికి చీఫ్ సెక్రటరీ, సీసీఎల్ఏ, ఉన్నతాధికారులు వచ్చే అవకాశం ఉందని, అన్ని ఏర్పాట్లు జాగ్రత్తగా చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ.మలోల, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి వెంకట రాజేష్, ఆర్డీవోలు కేశవ నాయుడు, వసంత బాబు, జిజిహెచ్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, మైన్స్ డిడి ఆదినారాయణ, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, జిల్లా ఫైర్ అధికారి శ్రీనివాసరెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిఐసీ జిఎం శ్రీనివాసరావు, రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు దివాకర్ బాబు, సెక్రటరీ సోమశేఖర్, జేఎస్టీయూ అధికారి, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, డిఎస్డిఓ, ఆర్డీటి ప్రతినిధి, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకం

## రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నీ ఏర్పాటు అభినందనీయం -వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్





**అనంతపురం (క్రీడలు), అక్టోబర్ 07,(రిపబ్లిక్ న్యూస్):** సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ పేర్కొన్నారు. అనంతపురం ఆర్డీటీ స్టేడియంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) ఆధ్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్ లో వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా బీసీ రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. అనంతపురం వేదికగా రాష్ట్ర స్థాయి జర్నలిస్టు క్రికెట్ లీగ్ పోటీలు జేశాప్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. నిత్యం పని ఒత్తిళ్లతో ఉండే జర్నలిస్టుల మానసికోల్లాసం కోసం జేశాప్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. ప్రతి జర్నలిస్టు ఎదో ఒక క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. జర్నలిస్టులకు ఎప్పటికీ నా వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు జగదీష్, మొడియం ప్రసాద్, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

# 10 న అంతర్జాతీయ బాలిక దినోత్సవం

## -శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ పీడీ ప్రమీల

**శ్రీ సత్యసాయి పుట్టపర్తి, అక్టోబరు 07,(రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ బాలిక దినోత్సవ కార్యక్రమాన్ని ఈనెల 10న శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ పీడీ ప్రమీల మంగళవారం తెలిపారు. ఇందులో భాగంగానే ప్రతి సచివాలయం పరిధిలోని పాఠశాలలో బాలికల హక్కుల పరిరక్షణ, బాల్యవివాహాలు, వ్యక్తిగత పరిశుభ్రత, అనీమియా, విద్య ప్రాధాన్యత, ఫైనాన్షియల్ లిట్రసి, నాయకత్వ లక్షణాలు మొదలగు వాటిపైన పాఠశాల పిల్లలకు వ్యాసరచన పోటీలు, కాంపిటీషన్స్ ఎలక్యూషన్ స్పోర్ట్స్ కల్చరల్ ఆక్టివిటీల నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**విజేతలకు బహుమతులు ప్రధానం**

మండల స్థాయిలో 10వ తేదీ జరిగే ప్రోగ్రాంలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తేదీ నందు కిశోరి వికాసం సంబంధించిన 12 అంశాలపై పిల్లలకు అవగాహన కల్పిస్తూ బాలికల విశిష్టతను తెలియజేయనున్నట్లు వెల్లడించారు. మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల సమైక్య లీడర్లు, ఉపాధ్యాయులు, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# రామ నామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన వాల్మీకి తీరు అందరికీ ఆదర్శనీయం





**చౌడేపల్లి అక్టోబరు 07 రిపబ్లిక్ న్యూస్** ప్రపంచానికి రామాయణం అయితే హాసన్ అందించిన మహర్షి వాల్మీకి, వేటగాడు అయిన వాల్మీకి రామనామాన్ని జపిస్తూ మహర్షిగా మారిన తీరు అందరికీ ఆదర్శనీయం. నేడు ఆ మహనీయుడికి జయంతి సందర్భంగా మండల కేంద్రమైన చౌడేపల్లిలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని వాహనంపై ఉంచి ఊరంతా ఊరేగించారు. యువకులు సాంస్కృతిక కార్యక్రమాలు, కోలాటలు, చెక్కభజనలు వంటి కార్యక్రమాలతో ఊరంతా ఊరేగించారు. వాల్మీకులను ఎస్టీలు జాబితాలో చేర్చాలని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వాల్మీకి సోదరులందరూ పాల్గొన్నారు.

# బోరు మోటర్ కేబులు వైరు చోరీ




**చౌడేపల్లి అక్టోబర్ 07 రిపబ్లిక్ న్యూస్** మండలంలోని శెట్టిపేట పంచాయితీ తోడగురుపల్లికి చెందిన ఓబుల్ రెడ్డి అనే రైతు యొక్క కేబుల్ వైరును చోరీ జరిగింది. గ్రామానికి సమీపంలో బోరు మోటర్ ఉంది సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు బోరు మోటర్ కొన్న కేబుల్ వైరును దొంగలించుకుని వెళ్లారనీ రైతు వాపోయారు. వ్యవసాయమే జీవితంగా మారిన ప్రస్తుత సమాజంలో వైర్ల దొంగతనాలు రైతులను మరింత కుంగదిస్తుంది.


## సీజేఐ బిఆర్ గవాయ్ పై దాడికి నిరసిస్తూ న్యాయవాదుల నిరసన



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 8 ప్రజా రిపబ్లిక్ న్యూస్** సుప్రీంకోర్టులో సీజేఐ బిఆర్ గవాయ్ పై న్యాయవాది రాకేష్ కిషోర్ దాడికి యత్నించడాన్ని తీవ్రంగా ఖండిస్తూ సంగారెడ్డి జిల్లా కోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో జిల్లా కోర్టు ముందు మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు ఆర్. శ్రీనివాస్, పి. రామారావు, డి. నారాయణ, ఎన్. కృష్ణ, బి. దర్శన్, జి. సుభాష్ చందర్, ఎల్. ఉదయ్, నిజాముద్దీన్ రషీద్, శ్రీను నాయక్, బి. లక్ష్మి లు మాట్లాడుతూ సిజెఐపై దాడి భారత రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా చూడాలన్నారు. దేశంలో లౌకికత్వాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో భారత రాజ్యాంగం పెట్టని గోడల ఉందని, దానిని ధ్వంసం చేయడానికి సనాతన ధర్మం పేరుతో కొన్ని దుష్ట శక్తులు ప్రయత్నిస్తున్నాయని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి న్యాయవాదులు ముందు వరుసలో ఉండాలని పిలుపునిచ్చారు. దాడికి యత్నించిన న్యాయవాది రాకేష్ కిషోర్ పై ఎఫ్ ఐ ఆర్ రిజిస్టర్ చేసి, జీవితంలో తిరిగి నల్లకోటు వేసుకొని, దేశంలో ఏ కోర్టులో కూడా వాదించకుండా ఆయన బార్ కౌన్సిల్ సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఘటనపై క్షుణ్ణంగా దర్యాప్తు చేసి నిందితుడు ఆయన వెనుక ఎవరైనా వ్యక్తులు ఉంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగం ముద్దు- మనువాదం వద్దు, రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, న్యాయ వ్యవస్థ పై దాడిని ఖండించాలి అని నినదించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బి. రత్నాకర్, సంజీవయ్య, జి. పెంటయ్య, కటకం రాములు, పి. యాదయ్య, అపర్ణ, విజయదుర్గ, కే సుభాష్ చందర్, సింధుజ, చందర్ నాయక్, జైపాల్, కెప్టెన్ ప్రభాకర్, చిరంజీవి, సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ హామీలపై మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శలు, బీఆర్ఎస్ పార్టీ లోకి కాంగ్రెస్ పార్టీ వలసలు





**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 8 ప్రజా రిపబ్లిక్ న్యూస్** నారాయణఖేడ్ మండలం హంగిర్గా (కె) గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, రోడ్ల నాణ్యత లేమి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి విమర్శించారు. ఈ నేపథ్యంలో, ఆయన సమక్షంలో సుమారు 100 మంది వైజానాథ్, అనుచరులతో సహా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరిని మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకు లు పాల్గొన్నారు.

# బైపాస్ రోడ్డు విస్తరణ పనులు పరిశీలించిన సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా స్టాపర్, అక్టోబర్ 8 ప్రజా రిపబ్లిక్ న్యూస్** సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ అతిథి గృహం నుంచి బసవేశ్వర విగ్రహం వరకు చేపట్టిన బైపాస్ రోడ్డు విస్తరణ పనులను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మంగళవారం పరిశీలించారు. పనులు ఆలస్యం కావడానికి గల కారణాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. చెట్లు, విద్యుత్ స్తంభాల వల్ల పనులు నెమ్మదిగా జరుగుతున్నాయని హెచ్ఎండీఏ అధికారులు వివరించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని జగ్గారెడ్డి సూచించారు.